**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 97003 70499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P. VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 10-10-2025 | సంపుటి : 11 | సంచిక : 239 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి
క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి
రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి
వ్యవసయారంగంపై సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి,అక్టోబర్9: రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న లోపాలను సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.రైతు సేవా కేంద్రాలను రీ-ఓరియంటేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రైతులకు సేవలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ సేవల విషయంలో ఇవి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మంచి పోషక విలువల ద్వారా భూసారం పెంచాలి. ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి. 2026 ఖరీఫ్ సీజన్‌లో సేంద్రియ సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. ప్రకృతి సేద్యం ద్వారా కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలి. పోషకాల విషయంలో లోపాలను సవరించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రీయ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. రైతు సేవా



కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-ఓరియంటేషన్ ప్రక్రియ ద్వారా ఆ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు. భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు.

## బిహార్ ఎన్నికలు.. కొలిక్కొచ్చిన ఎన్డీయే కూటమి సీట్ల పంపకం

త్వరలో బిహార్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకం ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. అక్టోబర్ 13న ఎన్డీయే పార్టీలు అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. కూటమి పక్షాల మధ్య సీట్ల పంపకం విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని ఎన్డీయే వర్గాలు తెలిపాయి. బీజేపీ, జనతాదళ్ (యూ), లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ సంయుక్తంగా అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నాయి. ఈసారి సీట్ల పంపిణీ బాధ్యతను ఎన్డీయే పక్షాలు జేడీ(యూ)కు అప్పగించాయి. చిరాగ్ పాస్వాన్, జితన్ రామ్ మాంఝీ, ఉపేంద్ర కుష్వాహాతో చర్చలు జరిపే బాధ్యతను కూడా జేడీయూ తీసుకుంది. ప్రస్తుతం చర్చలు సానుకూల వాతావరణంలో



జరుగుతున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లను బీజేపీ దాదాపుగా పూర్తి చేసింది. అక్టోబర్ 12న పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కూడా సమావేశం కానుంది. ప్రతి నియోజక వర్గానికి సంబంధించి ముగ్గురు అభ్యర్థులతో కూడిన జాబితాను ఇప్పటికే సిద్ధం చేశారు. వీటిపై ఢిల్లీలో చర్చ అనంతరం తుది అభ్యర్థులతో కూడిన జాబితాను ఖరారు చేస్తారు. తొలుత ఢిల్లీలో అక్టోబర్ 11న రాష్ట్రానికి చెందిన పార్టీ కోర్ గ్రూప్ సమావేశం జరుగుతుంది. ఆ మరుసటి రోజు పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, బీజేపీ ప్రెసిడెంట్ జేపీ నడ్డా, ఇతర సీనియర్ నేతలు హాజరు కానున్నారు.

## వీఓఏలకు గుడ్ న్యూస్ చెప్పిన కూటమి ప్రభుత్వం

అమరావతి, అక్టోబర్ 09: గత వైసీపీ ప్రభుత్వంలో వీఓఏలకు విధించిన కాలపరిమితిపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కాలపరిమితిని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సెర్ప్ సీఈవో వాకాటి కరుణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మంరోవైపు ఎం ఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో వీఓఏల ప్రతినిధి బృందం ఈ రోజు వెలగపూడి సచివాలయంలో సమావేశమైంది.




ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్లారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో వీఓఏల పాత్ర ఎంతో కీలకమని వారికి ఆయన స్పష్టం చేశారు.రెండు నెలల్లో 5 జీ ఆండ్రాయిడ్ ఫోన్లను అందిస్తామని వీఓఏల ప్రతినిధి బృందానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు
వ్యవసాయశాఖ డైరెక్టర్‌గామనజీర్ జిలానీ సమూన్
ఏపీపీఎస్సీ సెక్రటరీగా పి.రవి శుభాష్

అమరావతి,అక్టోబర్9: రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో





ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్య ఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్వర్మెషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన్: కె ఎస్ విశ్వనాధ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్టెక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్: నూరూల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిట్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీధర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

## ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం

రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్
సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై 14న సమావేశం
వ్యర్థాలు కలిసే చోటు పరిశీలించి నిర్ణయం తీసుకుందాం
సమస్యలు పరిష్కరించకుండా దాటవేసే మనిషిని కాదు
అలాంటి పరిస్థితి వస్తే రాజకీయాలు మానేసి వెళతా
ఉప్పాడ మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ

కాకినాడ,అక్టోబర్9:ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట ఇచ్చారు. ఇప్పటికే ఉప్పాడ- కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉప్పాడలో నిర్వహించిన మత్స్యకారుల బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉందని గుర్తు చేశారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట




నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదని మత్స్యకారులు చెబుతున్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్యసంపద తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు.

## 12 వరకు ఆ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి..

చెన్నై: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 12 వరకు భారీ వర్షం కురుస్తుందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ విషయంపై గురువారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో బాహ్య ఉపరితల ద్రోణి ఏర్పడి ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలతో పాటు పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.ముఖ్యంగా నీలగిరి కోయంబత్తూరు, తేని, దిండిగల్, ఈరోడ్, కృష్ణగిరి, ధర్మపురి, సేలం నామక్కల్, తిరుపత్తూరు, రాణిపేట, వేలూరు, కాంచీపురం జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందనింది. శుక్రవారం కోయంబత్తూరు జిల్లాలోని కొండ ప్రాంతాల్లో, నీలగిరి, తేని, దిండిగల్, మైలాడుదురై, నాగపట్టినం, తిరువారూర్, తంజావూరు,పుదుక్కోట, కడలూరు జిల్లాలతో పాటు కారైక్కాల్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. 12 న కోయంబత్తూరు, నీలగిరి, తేని, దిండిగల్, విరుదునగర్, మదురై, శివగంగై జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ కారణంగా తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపింది.



# సంపాదకీయం

శుక్రవారం 10-10-2025

## పాపం చిన్నారులు

చూస్తూ చూస్తూ విషాన్ని ఎవరూ తాగరు. ఎదుటివారు తాగాలని కూడా కోరుకోరు. కానీ మన ప్రభుత్వాలు అలా చూస్తూ ఇక ఉండిపోయాయి. సిరప్ రూపంలో ఉన్న విషం తాగుతుంటే నిశ్శబ్దాన్ని నటించాయి. ఫలితంగా చాలా మంది పిల్లల ప్రాణాలు గాలిలోఎ కలిసిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వానిది సింహభాగం తప్పుంటే.. తయారుచేసిన కంపెనీ, రాసిన వైద్యులు ఈ దారుణంలో పాలుపంచుకున్నారుప్రస్తామన దేశ వ్యాప్తంగా ఇప్పుడు కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఈ సిరప్ తాగి మన దేశ వ్యాప్తంగా 15 మంది చిన్నారులు బలయ్యారు. వీరంతా కూడా ఐదు సంవత్సరాలలోపు వారే. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లో ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయి. వాస్తవానికి దగ్గు మందులు రసాయనాలు కలపడం నిషేధం. కానీ ఆ కంపెనీ ఆ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కింది. అంతేకాదు అడ్డగోలుగా కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లు విక్రయించింది. వైద్యులకు తాయిలాలు ఎర వేసి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను పిల్లలు తాగేలా చేసింది.మొదట్లో కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ తాగిన పిల్లలు బాగానే ఉన్నారు. ఆ తర్వాత అందులో ఉన్న రసాయనాలు వారి శరీరాల మీద ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. దగ్గు తగ్గడం మాట అటు వంచితే.. చివరికి వారి ప్రాణాలు పోయాయి. 2022లో మన దేశం నుంచి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గాంబియా దేశానికి ఎగుమతి అయ్యాయి. అక్కడ దాదాపు డజన్ మంది పిల్లలు చనిపోయారు. అయినప్పటికీ ఆ దారుణం నుంచి మన దేశం పాఠాలు నేర్చుకోలేదు. దీనికి తోడు ఔషధాల తయారీలో వ్యవస్థాపరమైన లోపాలు ప్రజల ప్రాణాలను ఎలా తీస్తున్నాయో ఈ ఉదంతం బయటపెట్టింది. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ నిర్వహించాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది.కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ విషయంలో అడుగడుగున ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కంపెనీకి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చింది. అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం విఫలమయ్యారు. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను తమిళనాడు రాష్ట్రానికి చెందిన శ్రీ సన్ అనే కంపెనీ తయారు చేసింది. ఈ కంపెనీ నిబంధనలు పాటించకపోగా.. ప్రమాదకర రసాయనాలను కలిపింది. వీటివల్ల చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ రసాయనాల వల్ల చిన్నారులు మెల్లిమెల్లిగా మరణానికి దగ్గరయ్యారు. పిల్లల ప్రాణాలు పోవడంలో అధికారులు, ప్రభుత్వం, శ్రీ సన్, వైద్యులు అందరూ భాగస్వాములేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆ కంపెనీ పై చర్యలు తీసుకొని.. చనిపోయిన పిల్లల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయికలుషితమైన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా సుమారు 20 మంది పిల్లలు మరణించిన తరువాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఔషధ ఉత్పత్తుల కోసం కఠినమైన పరీక్షా ప్రోటోకాల్‌లను అమలు చేయాలని సూచించింది. ముడి పదార్థాలు, తుది ఉత్పత్తులు రెండింటినీ క్షుణ్ణంగా బ్యాచ్ పరీక్ష చేయడం, డ్రగ్స్ నిబంధనల ప్రకారం భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, ఆమోదించబడిన విక్రేతల నుండి ప్రత్యేకంగా పదార్థాలను సోర్సింగ్ చేయడం అత్యవసరమని రెగ్యులేటర్ పేర్కొంది.చింద్వారా జిల్లాలో బాధిత పిల్లలు తీసుకున్న కోల్డ్రిఫ్ సిరప్‌లో ప్రమాదకరమైన స్థాయిలో డైథిలిన్ గ్లైకాల్ ఉందని, దాదాపు 500 రెట్లు ఎక్కువగా ఉందని దర్యాప్తులో తేలింది. మూత్రపిండాల వైఫల్యానికి కారణమయ్యే ఈ విషం కనీసం ఆరుగురు పిల్లలను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వడానికి అనుమతి లేనప్పటికీ, సిరప్ పెద్ద స్థాయిలో విక్రయించారు.పిల్లల మరణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను, ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను సస్పెండ్ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించారనే అభియోగంతో రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ను బదిలీ చేసింది. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన దగ్గు సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు. అదనంగా చింద్వారా పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని అరెస్టు చేయబడ్డాడు, అతని కుటుంబ క్లినిక్‌ను సీల్ చేశారు. అయితే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అతన్ని సమర్థించింది, మూల కారణం ఔషధ కంపెనీ లోపాలు, ఔషధ పర్యవేక్షణలో వ్యవస్థాగత బలహీనతలు అని పేర్కొంది.డ్రగ్స్ రూల్స్‌లోని 74(ఇ), 78(ఇ)(తితి) నిబంధనలను ప్రస్తావిస్తూ.. తనిఖీ సమయంలో ప్రతి బ్యాచ్ ఔషధాన్ని పర్యవేక్షించడం, తయారీదారులు వివరణాత్మక పరీక్ష రికార్డులను నిర్వహించేలా చూసుకోవడం రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ల బాధ్యత అని డైరెక్టరేట్ గుర్తు చేసింది. విడుదల ముందు పరీక్ష లేకుండా ఏ బ్యాచ్ మార్కెట్‌లోకి ప్రవేశించకుండా చూసుకోవాలి అని కమ్యూనికేషన్ పేర్కొంది, మెటీరియల్ సమగ్రతను నిర్ధారించడానికి కొనసాగుతున్న తనిఖీలు, విక్రేత ధృవీకరణ అవసరమని తెలిపింది.

# తెలంగాణలో డిజిటల్ హైవేలు

హైదరాబాద్, అక్టోబరు 9, తెలంగాణలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్రానుంది. ఢిల్లీ–గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో విజయవంతమైన ఈ టెక్నాలజీని నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోనూ అమలు చేయనుంది. ఇది ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ప్రమాదాల నివారణకు కీలకం కానుంది.తెలంగాణలో రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించబోయే పలు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అందుబాటులోకి రానుంది. ఢిల్లీ–గురుగ్రామ్ లను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఈ అధునాతన టెక్నాలజీ విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ దీన్ని అమలు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఈ అత్యాధునిక వ్యవస్థ ముఖ్యంగా జాతీయ రహదారుల పర్యవేక్షణ, ప్రమాదాల తక్షణ గుర్తింపునకు కీలకంగా మారనుంది. ఈ రహదారులను డిజిటల్ హైవేలుగా పిలుస్తారు. వీటిని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించి, పోలీసు, రవాణా శాఖలతో పూర్తి సమన్వయంతో పర్యవేక్షించనున్నారు.హైదరాబాద్– విజయవాడ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉండగా.. దీన్ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియాసన్నాహాలు చేస్తోంది. కన్సల్టెన్సీ డీపీఆర్ సమర్పించడంతో త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత ఇక్కడ యఓూ అందుబాటులోకి వస్తుంది.ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం, దక్షిణభాగం మొత్తం ంఎ టెక్నాలజీ పర్యవేక్షణలో ఉండనుంది. ఇప్పటికే ఉత్తరభాగానికి టెండర్లు పిలవగా.. నాలుగు నుంచి ఆరు వరుసలుగా మార్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి.ఔఊ–44 పరిధిలోని నాగ్‌పూర్–హైదరాబాద్–బెంగళూరు మార్గంతో పాటు ఖమ్మం–దేవరపల్లి రహదారిలోనూ ఈ టెక్నాలజీని అమలు చేయడానికి నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా సిద్ధమవుతోంది.నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా, మోర్త్ వర్గాలు భవిష్యత్తులో మంజూరు రహదారుల్లో ఇదే సాంకేతికతను ఉపయోగిస్తామని స్పష్టం చేశాయి.ఏటీఎంఎస్ వ్యవస్థలో భాగంగా డిజిటల్ హైవేలపై 360 డిగ్రీల కోణంలో పనిచేసే అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. కృత్రిమ మేధ సాయంతో ఈ కెమెరాలు నిరంతర నిఘా ఉంచుతాయి.ౖ ధరించకపోవడం,ౕ ఉల్లంఘన వివరాలు ఏఐ ద్వారా తక్షణమే రికార్డు అవుతాయి. ఈ సమాచారం కమాండ్ కంట్రోల్ కేంద్రానికి చేరగానే నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే జరిమానా విధిస్తారు.ఇవే కాక, ట్రాఫిక్ పర్యవేక్షణ, వాహన వేగం ట్రాకింగ్‌తో పాటు, రోడ్ల పక్కన ఏర్పాటు చేసే సందేశ సైన్‌బోర్డుల ద్వారా ప్రమాద వివరాలు, పొగమంచు, జంతువుల సంచారం వంటి అత్యవసర సమాచారాన్ని కూడా కృత్రిమ మేధ ఎప్పటికప్పుడు అందిస్తుంది. ఈ సమగ్ర వ్యవస్థ ద్వారా జాతీయ రహదారులపై సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# వ్యూహాత్మకంగా మజ్లీస్ పార్టీ

హైదరాబాద్, అక్టోబరు 9, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సమాయత్తమవు తున్నాయి. అయితే హైదరాబాద్ లో పట్టున్న ఎంఐఎం పార్టీ మాత్రం ఇంత వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అసలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేస్తుందా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. జూబ్లీహిల్స్ నియోజకవ ర్గంలో ఎంఐఎం కీలక భూమిక పోషించనుంది. నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. గతంలోనూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోటీ చేసింది. మిగిలిన పార్టీల కంటే అత్యధిక ఓట్లను ఎంఐఎం అభ్యర్థి సాధించింది. గతంలోనూ ఎంఐఎం తరుపున నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అత్యధిక ఓట్లను సాధించారు. గెలవకపోయినా అత్యధిక ఓట్లను సాధించారు. గత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కాంగ్రెస్ నుంచి పోటీ చేశారు. ఆయన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే ఈసారి మాత్రం అజారుద్దీన్ పేరు కాంగ్రెస్ పార్టీలో వినిపించడం లేదు. కేవలం మూడు పేర్లను మాత్రమే అధినాయకత్వానికి పంపింది. అందులో నవీన్ యాదవ్ పేరు మొదట ఉంది. గతంలో నవీన్ యాదవ్ ఎంఐఎం పార్టీలో ఉన్నారు. శ్రీశైలం యాదవ్ కుమారుడైన నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ బస్తీలో మంచి పట్టు ఉండటం కూడా కలసి వస్తుందని భావిస్తుంది. అయితే ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉండటంతో ఎంఐఎం తన పార్టీ అభ్యర్థిని నిలబెడుతుందా? లేక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు పలుకుతుందా? అన్నది మాత్రం తెలియాల్సి ఉంది.. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీతో ఎంఐఎం మిత్రుడిగా వ్యవహరిస్తుంది. గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినప్పటి నాటి నుంచి ఎంఐఎం వైఖరి మారింది. అప్పటి వరకూ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్న ఎంఐఎం తర్వాత కాంగ్రెస్ కు అనధికార మిత్రపక్షం గా తయారైంది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించే అవకాశాలను కొట్టిపారేయలేం. తాము పోటీలో నిలబడితే అది బీజేపీకి ప్లస్ గా మారుతుందని కూడా ఎంఐఎం భయపడే అవకాశముంది. ఈ ఎన్నికలకు ఎంఐఎం దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరోక్షంగానో.. ప్రత్యక్షంగానో కాంగ్రెస్ పార్టీకి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో మద్దతు పలికే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. త్వరలోనే దీనిపై స్పష్టత రానుంది.

## బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవాలు దానం చేసిన తల్లిదండ్రులు.


జనగామ ,రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామానికి చెందిన గాదె మురళీధర్ –శోభ దంపతుల కుమారుడు గాదె యుగంధర్(29) దసరా పండుగకు గ్రామానికి వచ్చి ఆదివారం రోజున తన మేనత్త కూమారుడు చందుతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఉప్పల్ దాటిన తర్వాత రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు.తీవ్రంగా గాయపడిన యుగంధర్ ను నగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు.నాలుగు రోజులు చికిత్స అందించిన వైద్యులు నిన్న బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు. ఎన్ని రోజులు ఐసియులో పెట్టి చికిత్సలు చేసిన ప్రయోజనం ఉండదని, అన్ని అవయవాలు పని చేస్తున్నందున అవయవాలు దానం చేయొచ్చని వైద్యులు సూచించారు. దీంతో తనయుడి 5 అవయవాలు దానం చేయడానికి తల్లిదండ్రులు అంగీకరించారు. వైద్యులు వెంటనే గుండె,కాలేయం,ఊపిరితిత్తులు,మూత్ర పిండాలు,రెండు కళ్లు వేరు చేసి, వివిధ ఆసుపత్రులల్లో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికోసం గ్రీన్ ఛానల్ మార్గంలో తరలించి ఆరుగురు రోగులకు అమర్చారు.ఇలా ఆరుగురు జీవితాల్లో వెలుగు నింపి గాదె మురళీధర్– శోభ దంపతులు ఆదర్శంగా నిలిచారు. తన ప్రాణాన్ని కోల్పోయినా తమ తనయుడు ఆరుగురికి ఊపిరి పోశాడని మురళీధర్– శోభలు కన్నీటి పర్యంతం అయ్యారు.అల్లారు ముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కుమారుడు తమకు దూరమవడంతో వారు గుండెలవిసేలా రోదించారు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే యుగంధర్ మరణ వార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కాంగ్రెస్ ఫార్ములా వర్కౌటవుతుందా

హైదరాబాద్, అక్టోబరు 9,) జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇక్కడ త్రిముఖ పోరు ఉన్నప్పటికీ.. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ మాగంటి సునీతను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీకి దిగే అవకాశం ఉంది. మజ్లిస్ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వనుండటంతో.. ముస్లిం–యాదవ్ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు కలిసివచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. అదే సమయంలో జూబ్లీహిల్స్ బైపోల్ కూడా జరగనుంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా.. నవంబర్ 14న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించి, విజేతను నిర్ణయిస్తారు.కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ రంగంలోకి దిగడం ఖాయం కావడంతో.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉంది. కానీ ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ ఇప్పటికే తమ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ప్రకటించింది. అనారోగ్యంతో మరణించిన మాగంటి గోపీనాథ్ భార్యకే టికెట్ ఇవ్వడంతో సానుభూతి తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది. బస్తీల్లో మాగంటికి ఉన్న పట్టు తమకు కలిసొస్తుందని భావిస్తోంది.మరోవైపు అధికార కాంగ్రెస్ మాత్రం తమ అభ్యర్థిని ప్రకటించలేదు. కానీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా ఉన్న నవీన్ యాదవ్‌కు ఆ పార్టీ టికెట్ దాదాపుగా ఖాయమైందనే ప్రచారం జరుగుతోంది. తాను పోటీలో లేనని బొంతు రామ్మోహన్ చెప్పడంతో.. నవీన్ యాదవ్‌కు లైన్ క్లియర్ అయ్యిందనే భావన వ్యక్తమవుతోంది. మరోవైపు మజ్లిస్ పార్టీ సైతం జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేయకుండా.. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందని సమాచారం. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ముస్లింలు పెద్ద సంఖ్యలో ఉన్నారు కాబట్టి.. మజ్లిస్ మద్దతునివ్వడం కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చే అవకాశం ఉంది.సాధారణంగా ఎవరైనా ఎమ్మెల్యే లేదా ఎంపీ మరణిస్తే.. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అనే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ హయాంలో పరిస్థితి మారింది. అధికార పార్టీ ఉపఎన్నికల్లో గెలవడం అనే కొత్త ట్రెండ్ మొదలైంది. గతంలో జరిగిన పాలేరు ఉపఎన్నికలో గులాబీ పార్టీ గెలవగా.. ఇటీవల జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిచింది.ఈ సెంటిమెంట్‌తోపాటు మరో ఫ్యాక్టర్ కూడా కాంగ్రెస్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. బిహార్‌లో ఆర్జేడీకి బలమైన ఓజ ఓటు బ్యాంక్ ఉంది. లాలుప్రసాద్ యాదవ్ సొంత సామాజికవర్గమైన యాదవులతోపాటు ముస్లింలు కూడా గంపగుత్తగా ఆర్జేడీకి ఓటేస్తుంటారు. ఈ ఓటు బ్యాంకు కారణంగా చాలా కాలంపాటు లాలు ఫ్యామిలీ బిహార్ రాజకీయాల్లో చక్రం తిప్పింది. అయితే మరోవైపు ఇతర ఓటు బ్యాంక్ కన్సాలిడేట్ కావడం, ముఖ్యంగా హిందూ ఓటు బ్యాంక్ ఎన్డీయే కూటమి వైపు మళ్లడంతో బిహార్లో ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమికి గెలుపు కష్టంగా మారుతోంది. కానీ 30 శాతానికిపైగా బలమైన ఓటు బ్యాంకు మాత్రం ఇప్పటికీ ఆర్జేడీకి వైపు బలంగా ఉంటోంది.నవీన్ యాదవ్‌కు టికెట్ దక్కితే.. ఇదే స్ట్రాటజీని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని చెప్పొచ్చు. నవీన్ యాదవ్ 2014లో మజ్లిస్ తరఫున పోటీ చేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రెండో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో 42 వేల ఓట్లు సాధించిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థిని మూడో స్థానానికి నెట్టారు. ముస్లింలు, యాదవుల ఓట్లు కన్సాలిడేట్ అవ్వడంతో ఆయన మాగంటికి గట్టి పోటీని ఇవ్వగలిగారు. 2018లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఆయనకు 18 వేలకుపైగా ఓట్లు పడ్డాయి. ఈ ప్రాంతంలో నవీన్ యాదవ్‌కు ఉన్న పట్టు ఏంటో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.ఉపఎన్నిక విషయానికి వస్తే.. అధికార పక్షం అండదండలు, ముస్లిం–యాదవ ఓటు బ్యాంక్ మద్దతు ఉండటం లాంటి అంశాలు నవీన్ యాదవ్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. ఉన్న బీసీ ఓటర్లను తమ వైపు మొగ్గుతారని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. నవీన్ యాదవ్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు దగ్గరి బంధువు. తలసాని సోదరుడి కుమార్తెనే నవీన్ యాదవ్‌కు ఇచ్చి వివాహం చేశారు. దీంతో తలసాని బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి సహకరిస్తారా లేదా అల్లుడి కోసం సైలెంట్‌గా ఉంటారా అనేది కూడా కీలకం కానుంది.ఓజ ఫ్యాక్టర్ వల్ల జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఉన్నాయనేది విశ్లేషకుల అంచనా. నియోజకవర్గంలో మాగంటి కుటుంబం పట్ల సానుభూతి బలంగా ఉండటం, ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసంతృప్తి తీవ్రంగా ఉంటే మాత్రం గులాబీ పార్టీ తన స్థానాన్ని నిలబెట్టుకోవచ్చు.

# కలిసికట్టుగా కేటీఆర్, హరీష్

హైదరాబాద్, అక్టోబరు 9,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫి కేషన్ జారీచేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో రాజకీయం వేడెక్కింది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నికలో సిట్టింగ్ సీటును గెలుపొందడం బీఆర్ఎస్ పార్టీకి కీలకంగా మార డంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు రంగంలోకి దిగారు. గతంలో ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ వంటి ఎన్నికల్లో ఎవరికి వారుగా బాధ్యత నిర్వర్తించిన కేటీఆర్, హరీశ్‌రావు ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కలిసి కట్టుగా వ్యూహరచన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి పుంజుకోవడంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు కీలకంగా మారనుంద ని భావిస్తున్న నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు ఈ ఎన్నికపై ప్రత్యేకంగా దృష్టి సారించారుఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిసస్తూ సమన్వయంతో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్టీ వ్యవహారాలను చక్కబెడుతూ, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తు న్నారు. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా చేజిక్కించుకునేందుకు వ్యూహాలకు పదును పెడుతున్నారు. జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండాను ఎగురవేసేందుకు పకడ్బందీగా ప్లాన్ చేస్తున్నారు.అయితే అధి కారం కోల్పోయాక పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలు, క్యాడర్‌లో నెలకొన్న నైరాశ్యాన్ని పటా పంచలు చేసేందుకు వారు కలిసి ముందడుగు వేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యతను సమష్టిగా పంచుకోవడం ద్వారా అటు కార్యకర్తలకు, ఇటు ప్రజలకు స్పష్టమైన సంకేతాలిచ్చేలా కేటీఆర్, హరీశ్‌రావు ప్లాన్ చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయా క బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పెద్దగా ప్రజాక్షేత్రంలోకి రాలేదు. అయినప్పటికీ ఒకవైపు కేటీఆర్, మరోవైపు హరీష్‌రావు పార్టీ వ్యవహారాలను, క్యాడర్‌ను



సమన్వయం చేస్తూ ముందుకు సాగుతు న్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మరోసారి బీఆర్ఎస్ బలాన్ని చూపించాల్సిన నేపథ్యంలో కేటీఆర్, హరీష్‌రావు కలిసి కట్టుగా వ్యూహ రచన చేస్తున్నారు.ఈ ఎన్నికల్లో స్పష్టమైన విజయం సాధించడంపై దృష్టి సారించారు. ఇప్పటివరకు వేర్వేరుగా పలు ఉప ఎన్నికలను నిర్వహించిన అనుభవం కేటీఆర్, హరీష్‌రావులకు ఉంది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఎంతో ప్రతిష్టాత్మకం కావడంతో బీఆర్ఎస్‌ను గెలిపించే బాధ్యతను ఇరువురు భుజాలకెత్తు కున్నారు. బీఆర్ఎస్‌లో ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీశ్‌రావు గతంలో ఇంచార్జ్‌గా ఉండి ముందుకు నడిపించిన హుజురాబాద్, దుబ్బాక వంటి ఉప ఎన్నికల్లో పరాజయం పాలైనప్పటికీ, నారాయణఖేడ్, పాలేరు ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా చేశారు.అర్బన్ ఓటర్లను అత్యంత ప్రభావితం చేసిన కేటీఆర్, గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించేందుకు కృషి చేశారు. దీంతోపాటు నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లోనూ కేటీఆరే బాధ్యత వహించి, అక్కడ పార్టీ గెలవడంలో కీలక పాత్ర పోషించారు. గతంలో ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా విజయ తీరాలకు చేర్చిన అనుభవం ఉన్న కేటీఆర్, హరీష్‌రావు మొదటిసారి ఒక ఉప ఎన్నికలకు కలిసి బాధ్యత వహిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన కొద్దీ కాలానికే కంటోన్మెంట్‌లో ఉప ఎన్నిక రావడంతో అక్కడ అధికార కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. అక్కడ కాంగ్రెస్ గెలవడానికి అన్ని విధాలా అనుకూలించింది. కానీ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తుంది. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తున్నది. ఈ రెండేళ్లు కాంగ్రెస్ పాలనకు రెఫరెండంగా చూపించడం ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను గెలవడంపై బీఆర్ఎస్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. వాస్తవానికి 2014లో టీడీపీ నుంచి గెలుపొందిన మాగంటి గోపీనాథ్ ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచారు. అయితే ఇప్పటికే రెండుసార్లు జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని కైవసం చేసుకున్న బీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికల్లో కూడా గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసుకోవాలని యోచిస్తుంది. దీంతోపాటు ఉప ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఎదుర్కోవడంతోపాటు బీఆర్ఎస్ తిరిగి పుంజుకున్నదని రాష్ట్రవ్యాప్తంగా గట్టి సంకేతాలు పంపాలని చూస్తుందిజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందడాన్ని కేవలం ఒక నియోజకవర్గానికి మాత్రమే పరిమితం చేయకూడదని బీఆర్ఎస్ భావిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను బహిర్గతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ఇక్కడ గెలిచేందుకు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పట్టు బిగించడానికి, బూత్ నుండి డివిజన్ స్థాయి వరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నాయకులను ఇన్‌చార్జ్‌లుగా నియమించింది

# పక్కాగా టీటీడీపీ ప్లాన్...

హైదరాబాద్, అక్టోబరు 9, ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం పార్టీకి ఘనమైన చరిత్ర ఉంది. పార్టీ ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చింది. ఎన్నో సంక్షోభాలను దాటుకొని ప్రధాన పార్టీగా నాలుగు దశాబ్దాల పాటు తన ఉనికి చాటుకుంటూ వస్తోంది. కానీ తెలంగాణలో ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. కనీసం ఆ పార్టీ విభాగానికి తెలంగాణ నుంచి అధ్యక్షుడు లేకపోవడం గమనార్హం. చివరిగా కాసాని జ్ఞానేశ్వర్ 2023 ఎన్నికల వరకు తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా ఉండేవారు. కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయడానికి నిరాకరించడంతో ఆయన తన అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అది మొదలు ఎంతవరకు అధ్యక్ష పదవి భర్తీ చేయలేదు. ఇది నిజంగా తెలుగుదేశం పార్టీకి పెద్ద లోటు తెలంగాణలో.. తాజాగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. సెటిలర్స్ ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తప్పకుండా పోటీ చేయాలని తెలంగాణ నేతలు కోరారు. కానీ పార్టీ అధినేత చంద్రబాబు నో చెప్పారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి చాలా చరిత్ర ఉంది. బలమైన ఓటు బ్యాంకు దాని సొంతం. కానీ కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు తర్వాత తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో దెబ్బ తగులుతూ వస్తోంది. 2014 వరకు గణనీయమైన పాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ ఊపిరిని తీయడం ప్రారంభించారు కెసిఆర్. తెలుగుదేశం పార్టీని దెబ్బ కొట్టి.. తన టిఆర్ఎస్ను బలోపేతం చేసి.. రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఓడిపోయారు. అయినా సరే తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు టిడిపి నాయకత్వం ఇష్టపడడం లేదు. దానికి కారణాలు కూడా తెలియడం లేదు.తాజాగా జూబ్లీహిల్స్ (ఉప ఎన్నికలు నేపథ్యంలో తెలంగాణ టిడిపి నేతలు చంద్రబాబును కలిశారు. పోటీ చేద్దామన్న ప్రతిపాదన పెట్టారు. అయితే బిజెపితో పొత్తు ఉన్న నేపథ్యంలో.. ఆ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్న తరుణంలో.. తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ వద్దని చంద్రబాబు వారిని వారించారు. అయితే ఈ విషయంలో తెలంగాణ టిడిపి నేతలు సైలెంట్ అయ్యారు. అలా అయితే తెలంగాణ టిడిపి అధ్యక్ష పదవిని భర్తీ చేయాలని వారు అధినేతను కోరారు.

కానీ చంద్రబాబు మాత్రం ముందుగా పార్టీ బలోపేతం చేయండి.. తరువాత చూద్దాం.. బలమైన నేతను అధ్యక్షుడిగా నియమిద్దాం అంటూ వారిని సముదాయించారు. అసలు చంద్రబాబు మధ్యలో ఏముందో తెలియక తెలంగాణ టిడిపి నేతలు అయోమయానికి గురయ్యారు. ఏం చేయాలో తెలియక సమావేశం నుంచి నిష్క్రమించారు.1983 నుంచి 2014 వరకు తెలంగాణలో ప్రధాన పార్టీగా తెలుగుదేశం ఉండేది. అయితే రాష్ట్ర విభజన తో ఏపీకి మాత్రమే పరిమితం అయింది. అయితే 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం నామమాత్రంగానే తెలంగాణలో పోటీ చేసింది. కెసిఆర్ తో ఉన్న అవగాహనతో అటు తరువాత పూర్తిగా వైసిపి తన రాజకీయ కార్యకలాపాలను ముగించింది. పోనీ వైసీపీ మాదిరిగా తెలంగాణ రాజకీయాలకు టిడిపి దూరంగా జరగలేదు. అలాగని క్రియాశీలకం కావడం లేదు. ఈ పరిస్థితిని చూసి తెలంగాణ టిడిపి నేతలు ఆందోళనకు గురవుతున్నారు. లక్ష 70 వేలకు పైగా సభ్యత్వాలు చేశారు. అయినా సరే నాయకత్వం నుంచి సరైన దిశా నిర్దేశం రాకపోవడంతో ఆందోళనలో ఉన్నారు తెలుగుదేశం పార్టీ శ్రేణులు. అయితే చంద్రబాబు మదిలో ఏముందో తెలియక వారు సతమతమవుతున్నారు.

# పైసా పుట్టటలేదా...

హైదరాబాద్, అక్టోబరు 9, ఏ రోటి కాడ ఆ పాట.. ఆ సామెతను ఇప్పుడు రాజకీయ నాయకులు నిజం చేసి చూపిస్తున్నారు. సోషల్ మీడియా బలంగా ఉన్నప్పటికీ.. మీడియా అత్యంత అప్డేట్ గా ఉన్నప్పటికీ రాజకీయ నాయకులు నాలుక మడత పెడుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్నచోట ఒక విధంగా.. అనుకూలంగా లేని చోట మరొక విధంగా మాట్లాడుతున్నారు. ఈ జాబితాలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ముందు వరుసలో ఉంటారు. ఎందుకంటే ఆయన రాజకీయ ప్రస్థానం టిడిపి నుంచి మొదలైంది. టిడిపిలో ఆయన పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన తర్వాత.. రాజకీయ ప్రయోజనాల కోసం భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఆ తర్వాత ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని గెలిచారు. మంత్రి కూడా అయ్యారుతన మాట తీరు వల్ల ఆయన సోషల్ మీడియా స్టార్ అయిపోయారు. స్థిరాస్తి వ్యాపారి, విద్యా వ్యాపారి కావడంతో సహజంగానే ఆయనకు మీడియాలో పాపులారిటీ ఉంటుంది. సోషల్ మీడియాలో కూడా మల్లారెడ్డి నిత్యం కనిపిస్తూ ఉంటారు. అందువల్ల ఆయన ఏం మాట్లాడినా సరే మీడియా విశేషమైన ప్రాచుర్యం కల్పిస్తుంది. సోషల్ మీడియా కూడా విపరీతమైన పబ్లిసిటీ కల్పిస్తుంది. అందువల్లే మల్లారెడ్డి తనకు తాను గొప్ప వ్యక్తిగా చెప్పుకుంటారు. పాలమ్మి, పూలమ్మి, కష్టపడి పైకొచ్చిన వ్యక్తిగా అభివర్ణించుకుంటారు. ఏదైనా దర్యాప్తు సంస్థలు తన మీదికి వస్తే మాత్రం సెంటిమెంట్ కార్డు ముందు పెడతారు.ఇటీవల మల్లారెడ్డి ఏపీలో పర్యటించారు. తిరుమల వెంకన్న స్వామి సేవలో తరించారు. ఆ సమయంలో అక్కడ విలేకరులతో ఆయన మాట్లాడారు. ఏపీ ముఖ్యమంత్రి గురించి గొప్పగా చెప్పారు. తెలంగాణలో ఐటీ అభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారని చెప్పుకున్నారు. మల్లారెడ్డి నోటి నుంచి ఆ మాటలు రావడంతో గులాబీ శ్రేణులు ఒక్కసారిగా ఆశ్చర్యపోయాయి. ఆ తర్వాత తెలంగాణకు వచ్చిన ఆయన ఒక్కసారిగా తన మాటను మార్చారు. రేవంత్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణలో రూపాయి కూడా పుడుతలేదని తన ఆవేదనని వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందని.. ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని.. యువత గుండెలో కేటీఆర్ ఉన్నారని.. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని పేర్కొన్నారు. అసలే మల్లారెడ్డి.. ఆపై రాజకీయాల గురించి సంచలన వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో.. ఆయన మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం మీడియాలో, సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది. మల్లారెడ్డి కోరుకున్నది కూడా ఇదే కాబట్టి.. విపరీతమైన ప్రచారం లభిస్తోంది.మల్లారెడ్డి అలా అన్నాడని కాదు కానీ.. తెలంగాణలో నిజంగానే రియల్ ఎస్టేట్ రంగం పడిపోయింది. కేసీఆర్ హయాంలో ఏ మూలన అయినా 30 నుంచి 40 లక్షలు ఉన్నా ఎకరం ఇప్పుడు 20 లక్షలు అన్నా ఎవరూ కొనడం లేదు. అసలు క్రయవిక్రయాలు పడిపోయాయి. దీంతో నిర్మాణ రంగం, దానికి అనుబంధ రంగాల్లో పైసా పుట్టని పరిస్థితి నెలకొంది. రేవంత్ సర్కార్ వచ్చాక చాలా రంగాలకు డబ్బుల కొరత వెంటాడుతోంది. మార్కెట్లోనూ డబ్బుల చెలామణీ బాగా తగ్గింది. తెలంగాణలో ప్రస్తుత పరిస్థితి చూస్తే మల్లారెడ్డి అన్నట్టుగా 'తెలంగాణలో రూపాయి పుడతలేదు..' అని మల్లారెడ్డి చెప్పింది నిజం..

# రా.. రమ్మంటున్న కెనడా

న్యూఢిల్లీ, అక్టోబు 9, మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా హెచ్?1బీ వీసా నియమాలు ప్రపంచ టెక్ రంగాన్ని కదిలించాయి. దీని ప్రభావం ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులు, విద్యార్థులపై పడుతోంది. మరోవైపు, కెనడా ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుని, నైపుణ్యవంతులను ఆకర్షించేందుకు కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో భాగంగా సెప్టెంబర్ 21న అమలులోకి తెచ్చిన కొత్త ఉత్తర్వుల ప్రకారం, హెచ్?1బీ వీసాకు మొదటి సారి అప్లై చేసేవారు లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది యజమానులు, ఉద్యోగులపై ఆర్థిక ఒత్తిడిని పెంచుతుంది, ముఖ్యంగా చిన్న కంపెనీలు, స్టార్టప్‌లకు ఇది భారమవుతుంది. ఈ నిర్ణయం వల్ల భారత్ నుంచి అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులు, టెక్ ఎక్స్‌పర్ట్‌లు ఆందోళనకు గురవుతున్నారు. గతంలోనే ట్రంప్ టర్మ్‌లో ఇలాంటి ఆంక్షలు ఉద్యోగ అవకాశాలను తగ్గించాయి, ఇప్పుడు ఈ ఫీజు పెంపు మరింత కష్టాలను తెచ్చిపెట్టవచ్చు. దీంతో అమెరికా టెక్ ఇండస్ట్రీలో నైపుణ్య లోటు ఏర్పడే అవకాశం ఉంది. అయితే ఇది దేశీయ ఉద్యోగాలను రక్షించాలన్న ట్రంప్ లక్ష్యాన్ని సాధించవచ్చు.ట్రంప్ ప్రకటన తర్వాత కొద్ది రోజుల్లోనే కెనడా ప్రధాని మార్క్ కార్నీ హెచ్?1బీ హోల్డర్ల కోసం ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇది అమెరికాలోని టెక్ వర్కర్లను కెనడాకు ఆహ్వానించడమే కాకుండా, వారికి సులభమైన వర్క్ పర్మిట్లు, ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ ఆప్షన్లు అందించడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. కార్నీ, గతంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్‌గా పనిచేసిన ఆర్థికవేత్త. ఈ మార్పులను అమెరికా ఫీజు హైక్‌కు ప్రతిస్పందనగా చూస్తున్నారు. ఇది కెనడా టెక్ హబ్‌లను బలోపేతం చేస్తుంది, ముఖ్యంగా టొరంటో, వాంకూవర్ వంటి నగరాల్లో ఇన్నోవేషన్‌ను ప్రోత్సహిస్తుంది.ట్రంప్ మొదటి టర్మ్‌లో కెనడా వీసా విజయాలుట్రంప్ మొదటి అధ్యక్ష పదవీకాలంలో ఇలాంటి ఆంక్షలు విధించినప్పుడు, కెనడా 48 గంటల్లోనే 10 వేల మందికి వర్క్ పర్మిట్లు జారీ చేసింది. ఇది టెక్ రంగంలోని అనేకమందిని ఆకర్షించింది. ఇప్పుడు మళ్లీ అదే రకమైన అవకాశం వస్తుందని ఐటీ ఎక్స్‌పర్ట్‌లు ఆశిస్తున్నారు. ఈ గత అనుభవాలు కెనడా ఇమ్మిగ్రేషన్ సిస్టమ్ యొక్క సమర్థతను చూపిస్తాయి, ఇది ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ, టీఈఎం?సంబంధిత డ్రాలు ద్వారా నైపుణ్యవంతులను వేగంగా స్వాగతిస్తుంది. ట్రంప్ నిర్ణయాలు అమెరికా టాలెంట్ పూల్‌ను తగ్గిస్తుండగా, కెనడా దానిని తనకు మళ్లించుకుంటోంది.కెనడాలో స్థిరపడినవారు తర్వాత అమెరికాకు బదిలీ అవుతున్నారు, ఎందుకంటే కెనడా నుంచి యుఎస్ వీసాలు సాధారణంగా సులభంగా లభిస్తాయి. ఇది డ్యూయల్?కంట్రీ స్ట్రాటజీగా మారుతోంది, ముఖ్యంగా ఎన్‌ఏఎఫ్‌టీఏ లాంటి ఒప్పందాలు (ఇప్పుడు యూఎస్‌ఎంసీఏ) ద్వారా ఇంట్రా?కంపెనీ ట్రాన్స్‌ఫర్లు సాధ్యమవుతాయి. ట్రంప్ ఆంక్షలు కెనడాను మధ్యవర్తిగా మారుస్తున్నాయి. దీర్ఘకాలికంగా అమెరికా టెక్ ఇండస్ట్రీకి నష్టం కలిగించవచ్చు. భారతీయ నిపుణులు ఈ మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా రిస్క్‌లను తగ్గించుకోవచ్చు, కెనడా ఆర్థిక వ్యవస్థ కూడా లాభపడుతుంది.ఆదిత్యకుమార్ సోమ వంటి నిపుణుల సూచనలు సోషల్ మీడియాలో ఐటీ ప్రొఫెషనల్స్ కెనడా ఆప్షన్లపై దృష్టి పెట్టమని సూచిస్తున్నారు. కెనడాలో ఉంటున్న ఆదిత్యకుమార్ సోమ, ఇన్నోవేటర్ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా, ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్లతో లైవ్ సెషన్లు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. ఇలాంటి సలహాలు ఆందోళనలో ఉన్నవారికి మార్గదర్శనం అందిస్తాయి. సోషల్ ప్లాట్‌ఫామ్‌లు ఈ చర్చలను వేగవంతం చేస్తున్నాయి.మొత్తంగా ట్రంప్ పొమ్మంటే.. మార్క్ కార్నీ మాత్రం రెడ్ కార్పెట్ వేస్తామని ప్రకటించారు. దీంతో కెనడా ఎప్పుడైనా వీసాలు జారీ చేసే అవకాశం ఉంది. దీంతో అటువైపు ఓ కన్నేసి ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు.

# నవీన్ యాదవ్ కే టిక్కెట్

హైదరాబాద్, అక్టోబరు 9, (న్యూస్ పల్స్) జూబ్లిహిల్స్ ఉపఎన్నికకు అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మొదటి నుంచి నవీన్ యాదవ్ ను అభ్యర్థిగా ప్రొజెక్ట్ చేస్తూ వచ్చారు. హైకమాండ్ అంగీకరించింది. జూబ్లిహిల్స్ లో చిన్న శ్రీశైలం యాదవ్ పేరు తెలియని వారు ఉండరు. సినీ ఇండస్ట్రీ మొత్తం ఆయనంటే భయంతో కూడిన గౌరవం ఇస్తుంది. అయితే ఆ గౌరవం భయం వచ్చిందని అంటారు. ఆయనకు అక్కడ రౌడీగా పేరు ఉంది. అలాంటి ఇమేజ్ ఉన్న ఆయన కుమారుడే నవీన్ యాదవ్. బస్తీల్లో పట్టు ఉన్న కుటుంబం. ముస్లిం వర్గాల్లోనూ వారికి పట్టు ఉంది. వారి ఇమేజ్ కారణంగా ప్రధాన పార్టీలు టిక్కెట్ ఇచ్చేవి కావని చెబుతారు. కానీ ఓవైసీ మాత్రం ఆ కుటుంబాన్ని ప్రోత్సహించారు. మజ్లిస్ తరపున నవీన్ యాదవ్ ఓ సారి పోటీ చేశారు. 2014లో మజ్లిస్ తరపున పోటీ చేసి .. 9వేల ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి గోపీనాథ్ చేతిలో ఓడిపోయారు. 2019లో బీఆర్ఎస్ తో అవగాహన కారణంగా టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేశారు.

# లగ్జరీ కార్లతో ఈడీ రైడ్స్...

## 200 కార్లు ఉన్నట్లు అంచనా

ముంబై, అక్టోబు 9, అకస్మాత్తుగా మలయాళం ఫిలిం ఇండస్ట్రీ ప్రముఖులపై ఈడీ ఆదిలాకారులు సోదాలు నిర్వహించడం మొదలు పెట్టారు. ముందుగా మలయాళం సూపర్ స్టార్ మమ్ముట్టీకి సంబంధించి చెన్నై లో ఒక ఆఫీస్ ఉంది. అక్కడ ఈడీ అధికారులు బుధవారం రోజున సోదాలు నిర్వహిస్తున్నారు. అంతే కాదు మమ్ముట్టీతో పాటు అతని తనయుడు దుల్కర్ సల్మాన్ పై కూడా ఐటీ సోదాలు నిర్వహిస్తున్నారు. రీసెంట్ గానే ఈయన నిర్మాతగా 'లోక' అనే చిత్రం తో భారీ ఇండస్ట్రీ హిట్ ని అందుకున్నాడు. అతి తక్కువ బడ్జెట్ లో తీసిన ఈ చిత్రం, ఫుల్ రన్ లో 300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టి సంచలనం సృష్టించింది. ఈ విషయం స్వయంగా దుల్కర్ సల్మాన్ నిర్మాణ సంస్థ ప్రకటించడం తో టాక్సులు సరిగా కట్టారా లేదా అని సోదాలు చేయడానికి వచ్చినట్టు చెప్తున్నారు.అంతే కాదు దుల్కర్ సల్మాన్ , పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి హీరోలపై లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేస్తున్నారు అంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ సమాచారం ఈడీ అధికారులకు అందడంతో ఆ కోణంలో కూడా సోదారు నిర్వహించారు. ఇలా 'ఆపరేషన్ సుకుమార్' ప్రేతో దేశం లోని ప్రముఖుల ఇళ్లపై సోదాలు నిర్వహిస్తూ సంచలనం సృష్టిస్తున్నారు ఈడీ అధికారులు. మొత్తం 17 ప్రాంతాల్లో ఏకకాలం లో సోదాలు జరుగుతున్నాయి. సోదాలు నిర్వహించిన తర్వాత విచారణలో ఏమి తెలిసాయి అనే దానిపై ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు. త్వరలోనే ఈడీ అధికారులు మన టాలీవుడ్ లో కూడా సోదాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఆపరేషన్ నమ్‌ఖోర్ పేరుతో కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ గతంలో దాదాపు 150?200 లగ్జరీ కార్లను గుర్తించింది. ఆ దాడుల సమయంలో దుల్కర్ సల్మాన్, అమిత్ చక్కలక్కల్ వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తర్వాత దుల్కర్ సల్మాన్ తన కార్లను విడుదల చేయాలని కోరుతూ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. వాహనాల అక్రమ రవాణాకేసును కొన్నాళ్లుగా సీరియస్‌గా తీసుకున్న ఈడీ.. భూటాన్ నుంచి దేశంలోకి ప్రీ ఓన్డ్ లగ్జరీ వాహనాలను విదేశీ మారక లావాదేవీలతో కొనుగోలు చేస్తున్నారని కనిపెట్టింది. దాంతో ఫెమా కూడా ఎంటరైంది.దక్షిణాదిలో ప్రేక్షకాదరణ పొందిన స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ లగ్జరీ కారు అక్రమ రవాణా కేసులో చిక్కుకోవడం సినీ పరిశ్రమలో తీవ్ర కలకలం రేపుతోంది. కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాల్లో దుల్కర్ సల్మాన్ 2004 మోడల్ ల్యాండ్ రోవర్ డిఫెండర్ ఎస్‌యూవీ కూడా ఉంది. ఒక్క కేరళ రాష్ట్రంలోనే అక్రమంగా దిగుమతి చేసుకున్న 150 నుంచి 200దాకా లగ్జరీ కార్లు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. కేవలం పన్ను ఎగవేత అంశమే కాదు.. దీని వెనుక మనీలాండరింగ్ కూడా జరిగిందని కస్టమ్స్ అనుమానిస్తోంది. స్వాధీనం చేసుకున్న వాహనాల పత్రాలను కస్టమ్స్ అధికారులు పరిశీలిస్తున్నారు. దుల్కర్ సల్మాన్‌తో సహా వాహన యజమానులందరికీ సమన్లు జారీ చేసి, వారి స్టేట్మెంట్లు నమోదు చేయబోతున్నారు దర్యాప్తు అధికారులు.ఈ ఏడాది ప్రారంభం లో దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్, యూవీ క్రియేషన్స్, గీత ఆర్ట్స్ వంటి సంస్థలపై ఐటీ సోదాలు నిర్వహించారు. అవినీతి చేసినట్టు ఎలాంటి ఆధారాలు లేకపోవడం తో ఐటీ అధికారులు వీళ్లకు క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు ఇంకా ఎవరిని టార్గెట్ చేయబోతున్నారో చూడాలి.

# రిజర్వేషన్ల హామీ నెరవేర్చడానికే తంటాలు ?

హైదరాబాద్, అక్టోబరు9, (న్యూస్ పల్స్)తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ గురువారం జారీ అయింది. ఉదయం పదిన్నర గంటల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. మధ్యాహ్నం హైకోర్టులో రిజర్వేషన్ల జీవోపై విచారణ ముగిసింది. సాధారణంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తరవాత కోర్టులు జోక్యం చేసుకోవు. అందుకే ప్రక్రియ ఎన్నికల వరకూ జరుగుతుందని నమ్ముతున్నారు. కానీ న్యాయపరిశీలనలో రిజర్వేషన్ల జీవో నిలబడలేకపోతే మొదటికే మోసం వస్తుంది. ఎన్నికల ప్రక్రియ కూడా చెల్లకుండా పోతుంది. ఎందుకంటే ఆ రిజర్వేషన్ల జీవో ఆధారంగానే ఎన్నికల జీవో ఇచ్చారు. ఆ జీవో చెల్లనప్పుడు ఎన్నికల ప్రక్రియ కూడా చెల్లదు. అందుకే రాజకీయ పార్టీలు ఇప్పటికీ స్థానిక ఎన్నికల ప్రక్రియను నమ్మలేకపోతున్నాయి. నామినేషన్ల గడువు ప్రారంభమైన వెంటనే .. తమ పార్టీ నేతలతో నామినేషన్లు వేయించాలని అధికార కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఇది ఓ రకంగా రాజకీయంగా ఒత్తిడి పెంచే వ్యూహమే. రిజర్వేషన్ల జీవోపై స్టే ఇస్తే.. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే అధికారం కోర్టులకు లేదని వాదించే ఓ ఆప్షన్ అధికార కాంగ్రెస్ పార్టీ వద్ద ఉంటుంది. కానీ కాంగ్రెస్ నేతలకూ ఈ ఎన్నికల చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. నామినేషన్లు వేసి ఖర్చులు పెట్టుకున్న తర్వాత అవి చెల్లకుండా పోతే నష్టపోతారు. ఇతర పార్టీలు ఈ ఎన్నికలను సీరియస్ గా తీసుకుంటున్న పరిస్థితులు కనిపించడం లేదు. రిజర్వేషన్ల జీవో ఇవ్వడానికి ప్రాతిపదిక అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు. ఆ బిల్లులను గవర్నర్ అధికారింగా ఆమోదించలేదు. అలాంటప్పుడు జీవో ఎలా ఇవ్వగలన్న ప్రశ్న వస్తోంది. గతంలో ఇలాంటి జీవోలు వచ్చినప్పుడు న్యాయపరిశీలనలో నిలబడలేదు. ఆ జీవో బేస్ గా చేసుకుని నిర్వహించిన ఎన్నికలు కూడా చెల్లలేదు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఇదే విషయాన్ని బహిరంగంగానే చెప్పారు. తొందరపడి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దని..ఈ జీవో ఆధారంగా జరిగే ఎన్నికలు చెల్లవని ఆయన తేల్చేశారు. అయన స్వయంగా బీసీ వర్గానికి చెందిన నేత. బీసీ రిజర్వేషన్లకు ఆయన వ్యతిరేకమయ్యే అవకాశం లేదు. రాజకీయంగా ఉన్న అనివార్యతలపైనే ఆయన మాట్లాడారు. అయితే ఆయన బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శలకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చడానికి చట్టపరంగా లేని అవకాశాలని కల్పించుకునే ప్రయత్నం చేస్తోంది. తాత్కలికంగా వారి ప్రయత్నాలు ముందుకు సాగవచ్చు కానీ అంతిమంగా ఔట్ పుట్ మాత్రం నిరాశ పరుస్తుందని గతంలో జరిగిన పరిణామాలు నిరూపిస్తున్నాయని రాజకీయవర్గాలు అంటున్నాయి. సెంటిమెంట్ రాజకీయాల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్ద రిస్క్ తీసుకుంటోందని అంటున్నారు. చట్టపరంగా జరగవని తేలినప్పుడు... పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న వాదన ఉంది. అయితే తెలంగాణ ప్రభుత్వ పెద్దలు మాత్రం ఏటికి ఎదురీదే ప్రయత్నాలే చేస్తున్నారు.

# ఆసక్తికరం... బీహారీయం

పాట్నా, అక్టోబరు 9, ఈ సంవత్సరం జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు గత ఎన్నికల కంటే భిన్నంగా ఉండబోతున్నాయి. కొత్త పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. చిరాగ్ పాస్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) తిరిగి ఎన్డీఏ శిబిరంలోకి చేరడం, ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జాన్ సురాజ్ ఎన్నికల అరంగేట్రం చేయడం, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని మజ్లీస్ ప్రభావం మొత్తం ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశంతో మరో అనిశ్చితి కనిపిస్తుంది. ఇక, ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది..! బీహార్‌లో సీట్ల పొత్తుపై అటు ఎన్డీఏ కూటమి , ఇటు ఇండి కూటమి కసరత్తును వేగవంతం చేశాయి. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనలో భారతీయ జనతా పార్టీ, జేడీయూ పార్టీలు ఉన్నాయి. కాంగ్రెస్‌కు ఆర్జేడీ 55 సీట్లను ఆఫర్ చేసింది.బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యింది. సీట్ల పొత్తుపై ఎన్డీఏ, ఇండి కూటమి నేతలు చర్చలు ప్రారంభించారు. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనతో జేడీయూ, బీజేపీ ఉన్నట్టు తెలుస్తోంది. 205 సీట్లలో రెండు పార్టీలు పోటీ చేయాలని నిర్ణయించాయి. మిత్రపక్షాలకు 38 సీట్లు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. చిరాగ్ పాశ్వాన్ నేతృత్వం లోని ఒఎఖ తమకు 40 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. అయితే బీజేపీ నేతలు మాత్రం 25 సీట్లు ఆఫర్ చేశారు. అయితే 40 సీట్లు ఇవ్వకుంటే ప్రశాంత్ కిశోర్‌తో పొత్తుకు చిరాగ్‌పాశ్వాన్ రెడీ అవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. చిరాగ్ పాశ్వాన్‌కు నచ్చచెప్పడానికి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆయనతో సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లలో పోటీ చేస్తే తాము అన్ని సీట్లలో గెలిచామని, దీని ఆధారంగా తమకు సీట్లు కేటాయించాలని చిరాగ పాశ్వాన్ పట్టుబడుతున్నారు.మాకు ఎలాంటి అసంతృప్తి లేదు. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏతో కలిసి పోటీ చేస్తామని పార్టీ అధ్యక్షులు చిరాగ్ పాశ్వాన్ ఇప్పటికే ప్రకటించారు. సీట్ల పొత్తుపై సీనియర్ నేతలు చర్చలు జరుపుతున్నారు. చర్చల్లో చిరాగ్ పాశ్వాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. 100 శాతం స్ట్రయిక్ రేటు ఉందని, యువ నాయకత్వం ఉంది. మహిళలకు ప్రాతినిధ్యం ఉంది. గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు కేటాయించాలని ఒఎఖ ఎంపీ శాంభవి చౌదరి అన్నారు. ఎన్డీఏ కూటమిలో జేడీయూ, బీజేపీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీలు ఉన్నాయి. హెచ్ఏఎంకు ఏడు, ఆర్ఎల్ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు బీజేపీ రెడీగా ఉంది.ఇండి కూటమిలో కూడా సీట్ల పొత్తుపై చర్చలు కొనసాగుతున్నాయి. 150 సీట్లు కావాలని ఆర్జేడీ నేతలు పట్టుబడుతున్నారు. కాంగ్రెస్‌కు 55 సీట్లు ఇస్తామని ఆఫర్ చేస్తున్నారు. మిగతా సీట్లను మిత్రపక్షాలకు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమవుతుంది. ఈ సమావేశం తరువాత పార్టీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.ఎన్నికల వ్యూహకర్త, రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్ తాను కొత్తగా స్థాపించిన జాన్ సురాజ్ రాబోయే బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. పార్టీ అభ్యర్థుల జాబితాను అక్టోబర్ 9న ప్రకటిస్తామని కిషోర్ సోమవారం తెలిపారు. రాబోయే బీహార్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. అయితే, తాను పోటీ చేసే నియోజకవర్గం పేరును ఆయన వెల్లడించలేదు. ఎన్డీయే లేదా ఇండియా బ్లాక్‌కు ఓటు వేయని 28 శాతం ఓటర్ల జన్ సురాజ్ పార్టీకి వస్తాయని కిషోర్ ఆశాభావం వ్యక్తం చేశారు.2020 నాటి విజయాన్ని పునరావృతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే బీహార్ ఎన్నికలకు సీమాంచల్ నుండి తన పార్టీ ప్రచారాన్ని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రారంభించారు. కిషన్‌గంజ్, కతిహార్, అరారియా, పూర్ణియా అనే నాలుగు జిల్లాలను కలిగి ఉన్న సీమాంచల్ ప్రాంతంలో అడుగుపెడుతోంది. 2020 బీహార్ ఎన్నికల్లో, ంఎఓఎఓ నాలుగు సీమాంచల్ జిల్లాల్లోని 24 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, వాటిలో ఐదు స్థానాల్లో విజయం సాధించింది. అయితే, 2022లో, మజ్లీస్ కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఖీఏఆకి ఫిరాయించారు.నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. షెడ్యూలును ప్రకటించడంతో ఎన్నికల కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. బీహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. కులగణన, నిరుద్యోగం, వలసలు ప్రధానాంశాలుగా ఎన్నికలు జరగబోతున్నాయి.243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో 121 స్థానాలకు నవంబర్ 6న ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 122 నియోజకవర్గాలకు నవంబర్ 11న ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుత అసెంబ్లీలో అధికార ఎన్డీఏకు 138 మంది సభ్యులు ఉండగా, ప్రతిపక్ష కూటమికి 103 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పదే పదే ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది.

# 13న సీఆర్డీఏ కార్యాలయం ప్రారంభం

అమరావతి, అక్టోబరు 9,అమరావతిలో సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. అక్టోబర్ 13వ తేదీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సీఆర్డీఏ ఆఫీసు ప్రారంభం కానుంది. ఉదయం 9:54 నిమిషాలకు సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవం జరగనుంది. సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసును మొత్తం ఏడు అంతస్తులలో నిర్మించారు. 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభం కాగా.. మధ్యలో అధికారం చేతులు మారటంతో పనుల్లో జాప్యం జరిగింది. ఎట్టకేలకు నిర్మాణం పూర్తి చేసుకున్న సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం.. ప్రారంభోత్సవానికి ముస్తాబైంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే అమరావతిలో నిర్మాణ పనులు కూడా మొదలయ్యాయి. తాజాగా అమరావతిలో ఓ కీలక ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అమరావతిలో సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. వాస్తవానికి ఈ కార్యాలయాన్ని దసరా పండుగ సందర్భంగా ప్రారంభిస్తారని అనుకున్నారు. అయితే వివిధ కారణాలతో కొన్ని రోజులు ఆలస్యమైంది. తాజాగా అక్టోబర్ 13వ తేదీ ఉదయం 9 గంటల 54 నిమిషాలకు అమరావతి సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభించనున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది.సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కనే రాయపూడి సమీపంలో సీఆర్డీఏ కార్యాలయం నిర్మించారు. ఆకట్టుకునే ఇంటీరియర్ డిజైన్స్, ఆధునిక నిర్మాణ శైలితో సీఆర్డీఏ ఆఫీసు నిర్మించారు. ఈ కార్యాలయం అందుబాటులోకి వచ్చిన తర్వాత సీఆర్డీఏ కార్యకలాపాలువిజయవాడ నుంచి అమరావతికి మారనున్నాయి. 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఆర్డీఏ ఆఫీసు పనులు ప్రారంభించారు. 2019 నాటికి గ్రౌండ్ ఫ్లోర్, ఏడు అంతస్తుల స్ట్రక్చర్ పూర్తి చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో నిర్మాణంలో జాప్యం జరిగింది. 2024 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన అనంతరం చంద్రబాబు నాయుడు.. అమరావతి పునర్నిర్మాణ పనులకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. 2024 అక్టోబరు నెలలో పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ప్రజాభిప్రాయం ద్వారా పది నమూనాల నుంచి ఒకదానిని ఎంపిక చేశారు. ఆ డిజైన్ ప్రకారం. భవనం ఎలివేషన్ రూపొందించారు.మరోవైపు సీఆర్డీఏ ఆఫీసులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. మొత్తం 4.23 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్మించారు. బిల్డప్ ఏరియా 2.42 లక్షల చదరపు అడుగులు కాగా.. ఏడు అంతస్తులలో దీనిని నిర్మించారు. ప్రతి అంతస్తూ 33 వేల చదరపు అడుగులు ఉంటుంది. సీఆర్డీఏ ఆఫీస్ గ్రౌండ్ ఫ్లోర్‌లో సమీకృత కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులను ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తారు. సౌండ్ ప్రూఫ్ టెక్నాలజీని ఉపయోగించి ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించారు.అమరావతిలో ట్రాఫిక్, వాతావరణం, పారిశుద్ధ్యం వంటి అంశాలను ఈ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తారు. సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసులోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసే ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో అమరావతిలోని ప్రముఖ నిర్మాణాల మైక్రో డిజైన్లను అందుబాటులో ఉంచుతారు. సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ, ముఖ్యమంత్రి నివాసం, రాజ్ భవన్ వంటి నిర్మాణాలు మైక్రో డిజైన్లను ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో ఉంచుతారు.మొదటి అంతస్తులో సమావేశ మందిరాలు ఉంటాయి. రెండు, మూడు, ఐదు అంతస్తులు సీఆర్డీఏ ఉపయోగించుకుంటుంది. నాలుగో అంతస్తులో సీడీఎంఏ (పురపాలక శాఖ డైరెక్టరేట్), ఆరో అంతస్తులో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఏడో అంతస్తులో పురపాలక శాఖ మంత్రి పేషీతో పాటుగా పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ, ప్రజారోగ్య శాఖ ఈఎన్‌సీ, ఇతర కార్యాలయాలు ఉంటాయి.ప్రారంభం తర్వాత, సీఆర్‌డీఏ, ంఆఅఛ, అఆఓం వంటి విభాగాలు, మున్సిపల్ ఆఫీసులు, ఊనీఆలు ఈ భవనానికి మారుస్తారు. ప్రస్తుతం విజయవాడ లెనిన్ సెంటర్‌లో ఉన్న సీఆర్‌డీఏ తాత్కాలిక కార్యాలయాన్ని ఓఇఖఓంకు అప్పగించనున్నారు.

# కూటమిలో చీలిక...

## జగన్ లాజిక్ ఇదేనా

విజయవాడ, అక్టోబరు 9,ఏపీలో కూటమి విచ్ఛిన్నం అవుతుందా? మూడు పార్టీల మధ్య చీలిక రానుందా? జగన్ ఇదే అభిప్రాయంతో ఉన్నారా? పార్టీ శ్రేణులకు ఇదే చెప్పారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. మూడు పార్టీల మధ్య పొత్తు ఉంటే వైసీపీకి కష్టం. పొత్తు విచ్ఛిన్నం అయితే కూటమికి ఇబ్బంది కరం. అయితే ఏపీలో కూటమి విడిపోతుందని జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులతో అన్నట్టు వార్తలు వచ్చాయి. ఇటీవల జరిగిన పరిణామాలను ఉదహరిస్తూ.. త్వరలో కూటమి విచ్ఛిన్నం కావడం ఖాయమని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్తలో ఎంత నిజం ఉందో తెలియదు కానీ.. ఇటీవల జరిగిన పరిణామాలు మాత్రం కూటమికి చేటు తెచ్చేలా ఉన్నాయి.ప్రధానంగా జగన్మోహన్ రెడ్డి మాత్రం అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలు, తరువాతి చిరంజీవి చేసిన కామెంట్స్, పవన్ కళ్యాణ్ ఇంటికి చంద్రబాబు వెళ్లడం వంటి వాటితో పొత్తు పెటాకులు అవుతుందని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఏకకాలంలో ఈ ఘటనలు జరగడం, దానినే జగన్మోహన్ రెడ్డి గుర్తుకు తెస్తూ పొత్తు విచ్ఛిన్నం అవుతుందని చెప్పడం వెనుక బలమైన వ్యూహం ఉన్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా తెర వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి ప్లాన్ వేసినట్లు అర్థమవుతుంది. ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు సొంత కుటుంబ సభ్యుల నుంచి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యేలా ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోంది.మెగాస్టార్ చిరంజీవిమృదుస్వభావి. రాజకీయాల్లోకి వచ్చి చేతులు కాల్చుకున్నారు. నాకు ఈ రాజకీయాలు వద్దు అంటూ సినిమాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ రాజకీయాల్లో ఉన్నారు. సినీ పరిశ్రమ లోను కొనసాగుతున్నారు. చిరంజీవితో పోల్చుకుంటే బాలకృష్ణకు దూకుడు ఎక్కువ. అదే సమయంలో రాజకీయాల్లో ఉన్న పదవులు, పైరవీలు కోసం ఆశించే మనిషి కాదు. పార్టీ పట్ల అంకిత భావం ఉంది. అయితే అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తనకు అనుకూలంగా మార్చుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. చాలా రకాల నెగిటివ్ ప్రచారం చేసింది. అయితే ఎప్పుడైతే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారో.. అప్పటినుంచి కొత్త ప్రచారం అందుకుంది. బాలకృష్ణ చేసిన డ్యామేజ్ ను కంట్రోల్ చేసేందుకు పవన్ కళ్యాణ్ ను చంద్రబాబు కలిసారని కొత్త భాష్యం చెబుతోంది.అయితే చిన్న చిన్న పొరపాట్లు అన్నవి సహజం. అవి చంద్రబాబు తో పాటు పవన్ కళ్యాణ్ కు తెలుసు. ఇప్పటికే వారు ఒక ప్రత్యేక వ్యూహంతో పని చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రానివ్వనని పవన్ కళ్యాణ్ చెబుతూ వచ్చారు. అటువంటిది చంద్రబాబుతో పాటు పవన్ కుటుంబ సభ్యుల ద్వారా.. పొత్తు విచ్ఛిన్నానికి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తే పవన్ కళ్యాణ్ ఊరుకుంటారా? ఈ ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని.. ఒకవేళ పొత్తు విచ్ఛిన్నం అయితే.. ఆ మరుక్షణం జరిగే పరిణామాలు అటు చంద్రబాబుకు తెలుసు. ఇటు పవన్ కళ్యాణ్ కు తెలుసు. అందుకే అందులో ఎంత మాత్రం నిజం లేదని కొట్టి పారేస్తున్నాయి కూటమి వర్గాలు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# హడావుడి, అలజడి సృష్టించడానికే జగన్ కుట్రలు

## జగన్ విశాఖ పర్యటన పూర్తిగా స్వార్థ రాజకీయం కోసమే: చీఫ్ విప్ జీవీ

వైసీపీ విమర్శలపై చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ధ్వజంవిశాఖపట్నంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఒకేఒక్క ఉద్దేశంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి అక్కడికి పర్యటనను ప్లాన్ చేశారని ధ్వజమెత్తారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రజల సమస్యల కంటే రాజకీయ హడావుడి సృష్టించడమే ఈ పర్యటన అసలు ఉద్దేశమని ఆయన విమర్శించారు. బుధవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో వైద్య కళాశాలలపై జగన్, వైకాపా విమర్శలు, రాద్ధాంతంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానం, ప్రైవేటీకరణ మధ్య తేడా కూడా తెలియక అబద్ధప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. వైద్య విద్యలో నాణ్యత పెంచి, మరింత సౌకర్యాలను ప్రజలకు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకొస్తున్న పీపీపీ విధానాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు. పీపీపీ విధానంలో ఏర్పాటు కానున్న కళాశాలల్లో సీట్లు, ఫీజులు పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయని, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ అంశమూ ఉండదన్నారు. అయినప్పటికీ జగన్ రెడ్డి ఈ నిజాలు తెలిసీ కావాలనే వైద్య కళాశాలలపై అబద్ధప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా విశాఖకు తేవలేదని గుర్తుచేసిన ఆయన, అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని విశాఖపై ఇప్పుడు చూపిస్తున్న హఠాత్తు ఆసక్తి రాజకీయ స్వార్థమేనని అన్నారు.

# మళ్లీ భూసేకరణా...

విజయవాడ, అక్టోబరు 9, అమరావతి రాజధానిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అమరావతిలో భూసేకరణ పై ఫోకస్ చేసింది. రైతులు ఇవ్వని భూములను సేకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ భూములను ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా సేకరించనున్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని వర్తింపజేయనున్నారు. గతంలో నోటిఫై చేసిన 343.36 ఎకరాల భూసేకరణను ఉపసంహరించి.. కోర్టు కేసులను పరిష్కరించడానికి సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. ఈ లెక్కన 2800 ఎకరాల భూమి ఇంకా సమీకరణలు ఇవ్వాల్సి ఉంది. గుంటూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.అమరావతి రాజధానికి సంబంధించి భూ సమీకరణలో కొంత భూమి ఇవ్వకపోవడం వల్ల.. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సంస్థలకు భూ కేటాయింపులు, రైతులకు స్థలాల కేటాయింపు వంటి పనులు ఆగిపోతున్నాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సమస్యలను అధిగమించడానికి ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతోంది. ఎప్పటికీ రాజధాని అమరావతిలో ప్రత్యేక ప్రాజెక్టుల అమలు కోసం కంపెనీల చట్టం కింద ఒక ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు పొరపాలక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే నిర్ణయించిన ఎనిమిది ప్రాజెక్టులతో పాటు భవిష్యత్తులో చేపట్టే ఇతర ప్రాజెక్టులు కూడా నిర్వహించనుంది. 10 కోట్ల రూపాయల షేర్ క్యాపిటల్ తో ప్రారంభం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఉండనున్నారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ప్రధానంగా గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ ఇండస్ట్రీలు, కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, రోప్ వే, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ఉన్నాయి. ఇవన్నీ అమరావతి రాజధాని నిర్మాణంలో కీలక పాత్ర పోషించేవే. అమరావతిని ఒక ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంలో ఈ సరికొత్త విధానం కీలక పాత్ర పోషించనుంది.రాజధాని అమరావతి రైతుల్లో కొందరు ప్రభుత్వ భూసమీకరణకు అంగీకరించడం లేదు. తమ భూములను రాజధాని నిర్మాణానికి ఇవ్వబోమని వారు స్పష్టం చేస్తున్నారు. తమకు ఈ భూములే జీవోనాపాధి అని ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెబుతున్నారు. అంతేకాదు తాజాగా రాజధాని అమరావతిలో పర్యటించిన వరల్డ్ బ్యాంకు అధికారులకు రైతులు సీఆర్డీఏ అధికారులపై ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన పసుపులేటి జమలయ్య, కలపా శరత్ కుమార్ లు మందడంలోని తన భూములను బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని, తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. దీంతో అమరావతి రాజధాని రైతులకు సంబంధించిన ఫిర్యాదును పరిశీలించిన వరల్డ్ బ్యాంకు బృందంలోని సభ్యులు రైతులు ఇవ్వనని చెబుతున్న భూముల వివరాలను పరిశీలించాని సీఆర్డీఏ అధికారులను కోరారు. దీనిపై పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని కూడా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సీఆర్డీఏ అధికారులు కోరారు. దీంతో రెవెన్యూతో పాటు సీఆర్టీఏ అధికారులు నేడు భూముల ఇవ్వని రైతుల వివరాలతో పాటు సమగ్ర సర్వేను అమరావతి ప్రాంతంలో చేపట్టనున్నారు. గతంలో రాజధాని భూములు ఇచ్చిన రైతులకు ఇంకా ప్లాట్లు కేటాయించలేదని, తమ భూమని ప్రభుత్వం తీసుకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వారంటున్నారు. రాజధాని పరిసర ప్రాంతంలో రెవెన్యూ, సీఆర్డీఏ అధికారులు సర్వే చేపట్టనుండటంతో పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఫిర్యాదు చేసిన రైతులకు చెందిన భూములు కావని సీఆర్డీఏ అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు తెలిపారు. అయితే సమాచార హక్కు చట్టం నుంచి సేకరించిన సమాచారాన్ని రైతులు ఇవ్వడంతో ప్రపంచ బ్యాంకు కూడా సర్వే చేయాలని పురమాయించింది. సర్వే తర్వాత ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఈ భూముల విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వానికి సహకరిస్తూ అందరూ భూములు ల్యాండ్ పూలింగ్ కింద ఇస్తే కొందరు మాత్రం ససేమిరా అంటుండటంతో అధికారులకు తలనొప్పిగా మారింది.

# డిజిటల్ బుక్ రివర్స్....

అనంతపురం, అక్టోబరు 9, ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి వేధింపులు తప్పడం లేదు. గతంలో తమిళనాడులో ఈ తరహా సంస్కృతి ఉండేది. కానీ ఇప్పుడు అది ఏపీకి పాకింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టిడిపికి వేధింపులు తప్పలేదు. ఇప్పుడు టిడిపి కూటమే అధికారంలో ఉండడంతో వైసీపీకి తప్పడం లేదు. ఈ తరుణంలో పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపేందుకు ప్రతిపక్ష పార్టీలు చేయని ప్రయత్నం అంటూ లేదు. గతంలో లోకేష్ తన పార్టీ కార్యకర్తల కోసం రెడ్ బుక్ రాశారు. ఇప్పుడు అదే అవసరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రావడంతో డిజిటల్ బుక్ అంటూ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. కానీ ఈ డిజిటల్ బుక్ వికటిస్తోంది. అదే డిజిటల్ బుక్ లో వైసీపీ మాజీ ఎమ్మెల్యేలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ మంత్రి విడదల రజిని తనను మోసం చేశారంటూ ఒక వ్యక్తి డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేశారు. తాజాగా అనంతపురం జిల్లాలో మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి పై ఇదే తరహా ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇది వికటిస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆందోళనతో ఉంది.రాష్ట్రవ్యాప్తంగా నారా లోకేష్ పాదయాత్ర చేశారు. ఈ నేపథ్యంలో అప్పట్లో ఎదురైన ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా తాను రెడ్బుక్ రాస్తున్నానని.. టిడిపి శ్రేణులను ఇబ్బంది పెట్టే నేతలు, అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ ప్రకారమే నేతల అరెస్టు జరుగుతోందని.. వారు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్న టాక్ వినిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపేందుకు డిజిటల్ బుక్ ఆవిష్కరించారు. క్యాడర్ కోరుకున్నట్టు తగ్గట్టు డిజిటల్ బుక్ ను గ్రాండ్ గా ఓపెన్ చేశారు. అయితే అందులో ఏం ఫిర్యాదులు వస్తున్నాయో తెలియదు కానీ.. సొంత పార్టీ శ్రేణులు మాత్రం ఫిర్యాదులు చేస్తుండడం ఆందోళనకు దారితీస్తోంది.మొన్నటికి మొన్న మాజీ మంత్రి రజినిపై సొంత పార్టీ శ్రేణులే ఫిర్యాదు చేశారు. తాజాగా మడకశిర మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి పై సొంత పార్టీ వారి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తానంటూ తల నుంచి 25 లక్షల రూపాయలు తీసుకున్నారని కౌన్సిలర్ ప్రియాంక, ఆమె తండ్రి విక్రం ఆరోపణలు చేస్తూ డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేశారు. అంగన్వాడీ హెల్పర్ ఉద్యోగం కోసం తన దగ్గర రూ.75000 తీసుకున్నారంటూ మరో వ్యక్తి ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. అయితే ఇలా డిజిటల్ బుక్ రివర్స్ అవుతుండడంతో తలలు పట్టుకుంటుంది వైసీపీ నాయకత్వం. కేవలం 12 రోజుల్లో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలపై ఫిర్యాదు రావడంతో వైసీపీ హైకమాండ్ తలలు పట్టుకుంటోంది.

# ఎయిర్ పోర్టు తరహాలో రైల్వేస్టేషన్

తిరుపతి, అక్టోబరు 9, తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దాదాపు 95 శాతం పూర్తయిన ఈ పనులు కొద్ది నెలల్లోనే అందుబాటులోకి రానున్నాయి. కొత్తగా నిర్మిస్తున్న దక్షిణం వైపు స్టేషన్ భవనం ఆధునిక సౌకర్యాలతో యాత్రికులకు మరింత సౌకర్యవంతంగా మారనుంది. విమానాశ్రయ తరహాలో నిర్మించిన కాన్‌కోర్స్ పాత, కొత్త భవనాలను కలుపుతూ ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. తిరుమల వచ్చే భక్తులకు అనుకూలంగా ఉంటుంది.తిరుమల శ్రీవారి భక్తులకు, తిరుపతివాసులకు రైల్వేశాఖ తీపికబురు చెప్పింది. తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి.. కొద్ది నెలల్లోనే అందుబాటులోకి రానుంది. త్వరలోనే దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవనం నగరవాసులకు, యాత్రికులకు అందుబాటులోకి రానుంది. దక్షిణం వైపు నిర్మిస్తున్న కొత్త స్టేషన్ భవనం జీ+ అంతస్తులతో ఉంటుంది. 200 కార్లు, 500 ద్విచక్రవాహనాల పార్కింగ్ కోసం 9261 చదరపు మీటర్ల విస్తీర్ణంలో భూగర్భ పార్కింగ్ (బేస్మెంట్) సౌకర్యం కల్పిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో రైళ్ల రాకపోకలు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ లాంజ్ ఉంటాయి. మొదటి అంతస్తులో కామన్ వెయిటింగ్ హాల్, మహిళలకు ప్రత్యేక వెయిటింగ్ ఏరియా, ఫుడ్ కోర్ట్, మరుగుదొడ్లు, క్లాక్ రూమ్ లు ఏర్పాటు చేస్తున్నారు. మూడో అంతస్తులో రన్నింగ్ రూమ్, టీటీఈల విశ్రాంతి గదులతో పాటు పలు స్టాళ్లు అందుబాటులోకి వస్తాయి.ఉత్తరం వైపు ఉన్న స్టేషన్ భవనం కూడా జీ+ అంతస్తులతో నిర్మిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో రైళ్ల రాకపోకలు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ లాంజ్ ఉంటాయి. మొదటి అంతస్తులో కామన్ వెయిటింగ్ హాల్, షాపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. మూడో అంతస్తులో పలు కార్యాలయాలు ఉంటాయి. మొత్తం స్టేషన్ లో 23 లిఫ్టులు, 23 ఎస్కలేటర్లు అందుబాటులో ఉంటాయి. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికంగా మారి యాత్రికులకు మరింత సౌకర్యవంతంగా మారుతుంది.రైల్వేస్టేషన్‌లో కొత్తగా నిర్మించిన కాన్‌కోర్స్ ప్రయాణికులను ఆకట్టుకుంటోంది. ఇది విమానాశ్రయ తరహాలో దక్షిణం, ఉత్తరం వైపు భవనాలను కలుపుతుంది. పాత భవనాలను కొత్తగా నిర్మించిన కాన్‌కోర్స్‌తో అనుసంధానించడం వల్ల స్టేషన్ మొత్తం ఒకేలా కనిపిస్తుంది. ఈ కాన్‌కోర్స్‌లో కింద ఆరు ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. పైనుంచి ప్రయాణికులు సులభంగా ప్లాట్‌ఫాంలకు చేరుకోవడానికి ఎస్కలేటర్లు, లిఫ్టులు, మెట్లు ఏర్పాటు చేశారు. వృద్ధులు, పిల్లలు, ఎక్కువ లగేజీ ఉన్నవారు కూడా ఇబ్బంది పడకుండా ప్లాట్‌ఫాంలకు చేరుకోవచ్చు. రైలు వచ్చే వరకు ప్రయాణికులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పించారు. ఇక్కడ విశ్రాంతి తీసుకోవడానికి సీట్లు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు వంటివి అందుబాటులో ఉన్నాయి. ఈ కొత్త ఏర్పాటుతో రైల్వేస్టేషన్‌లో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది

# రైడెన్ కు అంతా సిద్ధం

విశాఖపట్టణం, అక్టోబరు 9, సాగర తీర నగరం విశాఖలో ఇదివరకే ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేయబోతుంది. రూ.16 వేల కోట్లతో సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో అనుమతి తీసుకుంది. తాజాగా విశాఖపట్నం నగరానికి మరో ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థ రాబోతోంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏఐ పవర్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపింది. దాని ద్వారా ఏఐ టెక్నాలజీతో విశాఖలో వేలాది కొత్త ఉద్యోగాలు రానున్నాయి.1,000 మెగావాట్ల డేటా సెంటర్ కోసం రైడెన్ సంస్థ రూ.87,250 కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. వచ్చే రెండున్నరేళ్లలో మొదటి దశ యూనిట్‌ను పూర్తి చేయాలని సంస్థ తమ ప్రతిపాదనల్ని ఏపీ ప్రభుత్వానికి పంపింది. గూగుల్ సంస్థ కూడా విశాఖపట్నంలో రూ.52 వేల కోట్లతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్‌కు నిర్ణయం తీసుకుంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ సైతం విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంతో ప్రభుత్వం ఆ సంస్థతో చర్చలు జరుపుతోంది. అందుకు సంబంధించి స్థలం, అనుమతలపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవెట్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నం జిల్లాలో 3 చోట్ల డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలని భావిస్తోంది. ఇందుకోసం తర్లువాడలో 200 ఎకరాలు, రాంబిల్లి అచ్యుతాపురం క్లస్టర్‌లో 160 ఎకరాలు, అడవివరంలో 120 ఎకరాలు కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించి, రెండున్నరేళ్లలో మొదటి దశ పనులు పూర్తిచేయనుంది. రైడెన్ సంస్థ ప్రస్తావించింది. 2026 మార్చి నాటికి నిర్మాణాలు ప్రారంభించి, 2028 జులై నాటికి పనులు పూర్తిచేసి కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రతిపాదనలు పంపింది. రైడెన్ సంస్థ ఏర్పాటు చేయనున్న 3 డేటా సెంటర్లకు దాదాపు 2,100 మెగావాట్ల విద్యుత్ అవసరం. విద్యుత్ సంస్థల నుండి తీసుకోవాలని సంస్థ భావిస్తోంది. తర్లువాడలో 929 మెగావాట్ల విద్యుత్, రాంబిల్లి డేటా సెంటర్‌కు 697 మెగావాట్ల విద్యుత్, అడవివరంలో 465 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని సంస్థ వెల్లడించింది.అమెరికాకు చెందిన గూగుల్ ఎల్ఎల్‌సీకి అనుబంధ సంస్థగా రైడెన్ ఏపీఏసీ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ కంపెనీ ఉంది. ఇది సింగపూర్‌కు చెందిన కంపెనీ. రైడెన్ సంస్థ నాస్‌డాక్ స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల జాబితాలో ఉన్నామని ఏపీ ప్రభుత్వానికి తెలిపింది.ఈ కంపెనీ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో మెజారిటీ వాటాదారు. రైడెన్ ఏపీఏసీ విశాఖలో ఏఐ డేటా సెంటర్ కోసం నిధులు ఇవ్వనుంది.

# జగన్ పర్యటన వేళ.. ఫ్లెక్సీల కలకలం

## జగన్ వ్యతిరేకంగా వ్యాఖ్యలు

నర్సీపట్నం,ఉమ్మడి విశాఖ జిల్లాలో గురువారం వైసీపీ అధినేత జగన్ పర్యటన నేపథ్యంలో అయనకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ప్రత్యక్షమయ్యాయి. నర్సీపట్నం మెడికల్ కాలేజీ భవనాలను జగన్ సందర్శించడానికి రానున్న సమయంలో నర్సీపట్నంలో ఫ్లెక్సీలు కలకలం రేపుతున్నాయి. వైసీపీ నెవర్ ఏగేయిన్. మాస్క్ ఇవ్వలేక హత్యలు చేసేవాళ్లు.. మెడికల్ కాలే?జీల గురించి మాట్లాడటమా? ప్రజలు.. తస్మాత్ జాగ్రత్త' అని ఫ్లెక్సీలో రాసి ఉంది.

# స్వీట్లు తెగ తింటున్నారా– మీ పని గోవిందా.. గోవింద



తీపి పదార్థాలను చూడగానే చాలామందికి నోరూరుతుంది. లొట్టలేసుకుంటూ తినాలనిపిస్తుంది. తింటారు కూడా. జిలేబీ, బాదుషా, జాంగ్రీ, లడ్డు వంటి చక్కెరతో తయారు చేసిన పదార్థాలను ఎప్పుడెప్పుడు తిందామా అనే ఆలోచనతోనూ చాలామంది ఉంటారు. మితిమీరిన చక్కెర పరిమాణాన్ని వినియోగించడం వల్ల మన ఆరోగ్యంపై పడే దుష్ప్రభావం గురించి పెద్దగా పట్టించుకోరు. టీ, కాఫీలోనూ మరింత ఎక్కువగా చక్కెరను కలుపుకొని తాగేవారిని మనం చూసే ఉంటాం. మోతాదుకు మించిన చక్కెర శరీరంలోకి చేరడం వల్ల సంభవించే దుష్పరిమాణాలు తెలిస్తే.. బహుశా ఆ సాహసం చేయకపోవచ్చు. చక్కెర కంటే బెల్లం వినియోగమే మంచిదంటూ నిపుణులు చెబుతుంటారు. దీనికి కారణం– చక్కెరతో పోల్చుకుంటే బెల్లంలో ఐరన్ శాతం అధికంగా ఉండటమే. చక్కెర అనేది ఒక రకమైన విషంగా చెప్పుకోవచ్చు. ఇది అనేక వ్యాధులకు కారణమని శాస్త్రీయబద్ధంగా నిరూపితమైంది కూడా.. రూ.2.50 లక్షల వైద్యసేవలు ఉచితం!" మన రోజువారీ దినచర్యల్లో భాగంగా చక్కెర వినియోగం అనేది 10 శాతానికి మించకూడదని నిపుణులు సూచిస్తుంటారు. రోజువారీ దినచర్యలో 10 శాతం పరిమాణం వరకు చక్కెను వినియోగించుకోవచ్చని చెబుతున్నారు. చక్కెర తయారీ ప్రక్రియలో ఉపయోగించే ప్రధాన పదార్థం సల్ఫర్. సల్ఫర్ ఎందులో వాడతారో మనకు తెలుసు కదా? బాణసంచా తయారీలో దీన్ని వాడుతుంటారు. సల్ఫర్..ఓ రసాయన మూలకం. అది మన శరీరంలోకి వెళ్లిన తరువాత.. దాన్ని ప్రక్షాళన చేయడం చాలా కష్టం. అనారోగ్యానికి దారి తీసే కొలెస్ట్రాల్ స్థాయిని ఇది పెంచుతుంది. చక్కెర మన శరీర బరువును పెంచుతుంది. ఊబకాయానికి కారణమౌతుంది. చక్కెర బ్లడ్ ప్రెషర్ పెరగడానికి కారణం అవుతుంది. మెదడుపై ఓ రకమైన దుష్ప్రభావాన్ని ఇది చూపుతుందని శాస్త్రీయ బద్ధంగా నిరూపితమైనట్లు నిపుణులు చెబుతున్నారు. చక్కెరకు ఉన్న ప్రధాన లక్షణం.. మనకు తీపి తెలియజేయడం. అందులో సుక్రోజ్ శాతం అధికంగా ఉండటం వల్లే దాని తీపి అనేది మనకు తెలుని ్తోంది. సుక్రోజ్‌ను మాత్రం మన ఁషులు జీర్ణం చేసుకోవడం కష్టం. అది అంత సులువుగా జీర్ణం కాబో దు. జంతువుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉంటుంది. 5 చక్కెర తయారీ ప్రక్రియలో 23 హానిక రమైన రసాయనాలను ఉపయోగిస్తారు. డయాబెటిస్‌కు ప్రధాన కారణం చక్కెర. కడుపు పుండుకు చక్కెర ప్రధాన కారణం. శరీరంలో ట్రైగ్లిజరైడ్స్ పెరుగుదల చక్కెర వల్ల వస్తుంది. పక్షవాతం రావడానికి చక్కెర ప్రధాన కారణం. సాధ్యవైనంతవరకు చక్కెరను వదిలివేసి, స్వచ్ఛమైన బెల్లం తినడం ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరం. అనేక రసాయనాలతో కలిగే పదా ర్థం కావడం వల్ల వీలైనంత వరకూ దూరం పెట్టాలని నిపుణు లు సూచిస్తున్నా రు. దాని స్థానంలో స్వచ్ఛంపైన బెల్లాన్ని వినియె ాగించాలని, దానివల్ల ఐరన్ శాతం పెరుగుత ుందని అంట ున్నారు.

# ప్రతి రోజూ ఇవి 4 గింజలు తింటే.. క్యాన్సర్, గుండె సమస్యలకు చెక్..!



ఈ రోజుల్లో ఆరోగ్యంగా ఉండటం.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యం. హోటళ్లు, రెస్టారెంట్స్ లో నాణ్యతలేని ఫుడ్ తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలను కోరి తెచ్చుకున్నట్లేనని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా జంక్, ప్రాసెస్డ్, ఫాస్ట్ ఫుడ్ వంటివాటికి దూరంగా ఉండాలని చెబుతున్నారు. అయితే ప్రతి రోజూ ఈ గింజలను తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుంచి బయట పడొచ్చని వైద్యులు వివరిస్తున్నారు. ఈ రోజుల్లో ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తప్పక తీసుకోవాల్సిందే. బాదం పప్పులో పోషకాలు అమోఘం. ప్రతి రోజూ వీటిని తినడం వల్ల అనేక లాభాలున్నాయని వైద్యులు చెబుతున్నారు. బాదంలో రిబోఫ్లేవిన్, ఎల్ కార్నిటైన్ అనేవి అధికంగా ఉంటాయని అవి మెదడు పనితీరును మెరుగు చేస్తాయని చెబుతున్నారు. అలాగే న్యూరోడీజనరేటివ్ వ్యాధులైన అల్జీమర్స్ లాంటివి రాకుండా బాదం కాపాడుతుందని డాక్టర్లు వివరిస్తున్నారు. మీ బాడీలో జరిగే మార్పులివే..!" అలాగే బాదంలో ఆరోగ్యకరమైన మోనో సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి గుండెకు మేలు చేస్తాయి. వీటిని రోజూ తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు మెరుగవుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజుకు నాలుగు బాదం తీసుకోవడం ద్వారా గుండెకు మంచిదని, క్యాన్సర్ వ్యాధులు రావని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. అలాగే రక్తంలో ఉన్న షుగర్ లెవల్స్ కంట్రోల్ చేయడానికి బాదంపప్పులు బాగా సహకరిస్తాయట. అంతేకాక జబ్బుల బారిన పడకుండా బాదంపప్పులు సహాయపడతాయని.. యాంటీ ఆక్సిడెంట్లు అయిన విటమిన్ ఈ రోగ నిరోధక శక్తిని పెంచుతుందని వైద్యులు చెబుతున్నారు. అలాగే బాదంలో ఉండే కాల్షియం, పాస్పరస్ లు ఎముకల బలానికి బాగా ఉపయోగపడతాయి. ఈ మినరల్స్ ఎముకల సాంద్రతను పెంచి గాయాల నుంచి రక్షిస్తాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

# కోడిగుడ్లలో పచ్చని సొన తినాలా.. వద్దా..? అసలు విషయం..!!

కోడిగుడ్లు. ఎన్నో పోషకాలు ఉండటం ఆరోగ్యం కోసం చాలామంది తీసుకుంటారు. అయితే, గుడ్డు లోని పచ్చని సొనను తినేందుకు మాత్రం చాలా మంది ఆలోచిస్తారు. దీనిని తీసుకోవటం ద్వారా ఆరోగ్య సమస్యలు వస్తాయనే అభిప్రాయం ఉంది. అదే సమయంలో కోడిగుడ్డు తో పాటుగా పచ్చని సొన పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. కొలెస్ట్రాల్.. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు మాత్రం పచ్చసొన కు దూరంగా ఉండాలి. ఎలర్జీలు ఉన్నవారికి మంచిది కాదు. అయితే,ఈ పచ్చ సొన తీసుకోవటం వలన కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కోడిగుడ్డు పచ్చనిసొన ఆరోగ్యకరమే అయినప్పటికీ కొన్ని రకాల అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం దీన్ని తినకూడదని వైద్యులు చెబుతున్నారు. గుండె జబ్బులు ఉన్నవారు, అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు పచ్చ సొనకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఆరోగ్యవంతంగా ఉన్నవ్యక్తులు రోజుకు 2 కోడిగుడ్లను పచ్చ సొనతో సహా తినవచ్చు. ఇతర వ్యక్తులు రోజుకు ఒక కోడిగుడ్డును మాత్రమే పచ్చసొనతో సహా తినవచ్చు. అంతకు మించి తినకూడదు. కోడిగుడ్డు పచ్చ సొనను వదిలేస్తే చాలా పోషకాలను కోల్పోవాల్సి వస్తుంది. శరీరానికి కావల్సిన అనేక పోషకాలు పచ్చసొనలో కూడా ఉంటాయి. కోడిగుడ్డును పచ్చని సొనతో సహా కలిపి పూర్తిగా తినవచ్చు. పచ్చసొనను విడిచిపెట్టాల్సిన పనిలేదు. ఇక ఇందులో అనేక విటమిన్లు కూడా ఉంటాయి. విటమిన్లు డి, బి12, ఎ, ఇ, కెలతోపాటు ఐరన్, సెలీనియం, ఫాస్ఫరస్, కోలిన్ లు సమృద్ధిగా ఉంటాయి.



పచ్చసొనను తినకపోతే ఈ పోషకాలను కోల్పోతారు. కనుక పచ్చ సొనను తినటం మంచిదని సూచిస్తున్నారు. పచ్చ సొనను తినడం వల్ల కోలిన్ అధికంగా లభించి మెదడు పనితీరు మెరుగు పడుతుంది. పచ్చ సొనలో లుటీన్, జియాజాంతిన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి కళ్లను రక్షిస్తాయి. పచ్చ సొనలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కోడిగుడ్డు పచ్చసొనలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వుల వల్ల ఆ సొనలోని విటమిన్లు ఎ, డి, ఇ, కె లను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. పోషకాహార లోపం ఉండదు. ఈ సొనను తింటే ఐరన్ లభించి రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ కోడిగుడ్డులోని పచ్చసొనను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే, గుండె సంబంధత సమస్యలు ఉన్నవారు మాత్రం పచ్చసొనకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

# గుండెపోటు అకస్మాత్తుగా రాదు! ఈ 8 లక్షణాలు కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వండి!




ప్రపంచవ్యాప్తంగా నేటికీ మరణాలకు ప్రధాన కారణంగా ఉన్నది మరేంటో కాదు.. గుండె జబ్బులు లేదా గుండెపోటు. ప్రతి ఏడాది దాదాపు 1.79 కోట్ల మంది గుండెపోటుతో మరణిస్తున్నారు. అయితే చాలా మంది గుండెపోటు అకస్మాత్తుగా వస్తుందని, ముందుగా ఎలాంటి సంకేతాలు ఇవ్వదని భావిస్తుంటారు. కానీ అది నిజం కాదు. దక్షిణ కొరియా, అమెరికా పరిశోధకులు జరిపిన తాజా రీసెర్చ్ ప్రకారం.. గుండెపోటు లేదా స్ట్రోక్ వచ్చిన వ్యక్తులలో దాదాపు 99 శాతం మందిలో సంవత్సరాల ముందుగానే కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపించాయి. అధిక రక్తపోటు, అధిక చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్ లేదా పొగతాగే అలవాటు వంటి రూపంలో ఈ సంకేతాలు బయటపడతాయి. ఈ సంకేతాలను సకాలంలో గుర్తించి, సరైన జీవనశైలిని అనుసరించడం ద్వారా గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ప్రారంభించిన ప్రధాని మోదీ గుండె జబ్బులను సూచించే 8 ముఖ్య సంకేతాలు ఇవే.. గుండె సంబంధిత వ్యాధులు నెమ్మదిగా, నిశ్శబ్దంగా పెరుగుతాయి. తొలి దశలో కనిపించే కొన్ని లక్షణాలు చిన్నవిగా లేదా సంబంధం లేనివిగా అనిపించవచ్చు. అందుకే చాలా మంది వాటిని విస్మరిస్తారు. కానీ ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అవేమిటంటే: ×నిరంతర అలసట లేదా శక్తి లేకపోవడం: చిన్న పని చేసినా త్వరగా అలసిపోవడం. ×చిన్న పనులు చేసినా శ్వాస ఆడకపోవడం: కొద్ది దూరం నడిచినా లేదా మెట్లు ఎక్కినా ఆయాసం రావడం. ×క్రమరహిత గుండె చప్పుడు: గుండె దడదడలాడటం లేదా లయ తప్పినట్లు అనిపించడం. ×పదేపదే గుండెల్లో మంట: లేదా ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం. ×అధిక రక్తపోటు లేదా కొలెస్ట్రాల్. నడుస్తున్నప్పుడు కాళ్ళలో తిమ్మిరి లేదా నొప్పి. ×దవడ, చేయి లేదా ఛాతీలో బిగుతుగా అనిపించడం. ×అకస్మాత్తుగా చెమట పట్టడం లేదా కారణం లేకుండా ఆందోళనగా అనిపించడం. మరిన్ని కనుగొనండి విద్య ఉద్యోగ వార్తలు క్రికెట్ మ్యాచ్ అప్డేట్స్ ఆటోమొబైల్స్ రివ్యూలు వీడియో వార్తల సేవలు పరిశోధన ఏం చెబుతోంది? పరిశోధకులు 90 లక్షలకు పైగా దక్షిణ కొరియన్లు, వేలాది మంది అమెరికన్లపై 20 ఏళ్లుగా అధ్యయనం చేశారు. గుండెపోటు, స్ట్రోక్ లేదా గుండె సంబంధిత తీవ్రమైన సమస్య రాకముందు దాదాపు ప్రతి ఒక్కరిలో కనీసం ఒక సంకేతమైనా ఉండేదని కనుగొన్నారు. రక్తపోటు, కొలెస్ట్రాల్ లేదా బ్లడ్ షుగర్‌లో స్వల్ప పెరుగుదల కూడా గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నార్త్‌వెస్టర్న్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ ఫిలిప్ గ్రీన్‌ల్యాండ్ ప్రకారం, ఈ స్వల్ప మార్పులను కూడా సీరియస్‌గా తీసుకోవాలి. సరైన జీవనశైలి, చికిత్సతో ఈ ప్రమాదాన్ని తగ్గించవచ్చని ఆయన స్పష్టం చేశారు.ుండె జబ్బులు లేదా గుండెపోటు కేవలం ఒక్క కారణం వల్ల రాదు. ఇవి కాలక్రమేణా అనేక కారణాలు కలవడం వల్ల వస్తాయి. ×పొగతాగడం లేదా పొగకు గురికావడం. ×ఎక్కువసేపు కూర్చోవడం, వ్యాయామం చేయకపోవడం. ×ఎక్కువగా వేయించిన లేదా తీపి పదార్థాలు తీసుకోవడం. ×అధిక రక్తపోటు లేదా చక్కెర స్థాయిలు. ×నిరంతర ఒత్తిడి, ఆందోళన లేదా సరిగా నిద్ర లేకపోవడం. ఈ కారణాలలో ఏ ఒక్కటి ఉన్నా మీ ధమనులకు నష్టం జరగడం మొదలవుతుంది. రెండు లేదా అంతకంటే ఎక్కువ కారణాలు కలిసినప్పుడు గుండెపోటు వచ్చే ప్రమాదం చాలా రెట్లు పెరుగుతుంది. గుండెపోటు, స్ట్రోక్‌లు అకస్మాత్తుగా కాకుండా నెమ్మదిగా వచ్చే మార్పుల ఫలితమని ఈ పరిశోధన స్పష్టం చేసింది. వీటిని సకాలంలో గుర్తించి సరిదిద్దుకోవచ్చు. వైద్యుల సలహా మేరకు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నా కూడా తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. మీ రక్తపోటు, చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నిరంతరం పర్యవేక్షించడం ప్రాణాలను కాపాడుతుంది. దీనితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, చురుకుగా ఉండటం, ధూమపానం మానేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా వృద్ధాప్యం వరకు మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# కాఫ్ సిరప్‌లే కాదు...ఈ 5 రకాల మందులు పిల్లలకు విషమే!

రాజస్థాన్,మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో దగ్గు సిరప్ తాగి చిన్నారులు మరణించిన సంఘటనలు దేశవ్యాప్తంగా భయాందోళనలు సృష్టిస్తున్నాయి. జలుబు, దగ్గు రాగానే చాలామంది తల్లిదండ్రులు డాక్టర్ సలహా లేకుండా పిల్లలకు కాఫ్ సిరప్‌లు ఇవ్వడం సాధారణం. కానీ, ఈ సిరప్‌లు ఇప్పుడు మృత్యువులా మారిన నేపథ్యంలో, ఈ అలవాటు ఎంత ప్రమాదకరమనే భయం వెంటాడుతోంది. అయితే, కేవలం దగ్గు మందు మాత్రమే కాదు...వైద్యుల సూచన లేకుండా పిల్లలకు ఇవ్వకూడని, వారికి ప్రాణాంతకం కాగల మరికొన్ని మందులు కూడా ఉన్నాయి. పెద్దల శరీరంలో మందుల ప్రభావం, ప్రతిచర్య (రియాక్షన్) వేరుగా ఉంటుంది, పిల్లల్లో వేరుగా ఉంటుంది. పెద్దలకు మేలు చేసే మందులు సైతం పిల్లలకు హానికరంగా మారే అవకాశం ఉంది. అందుకే, కొత్త మందులు ఇచ్చే ముందు తప్పనిసరిగా డాక్టర్ సలహా తీసుకోవాలి. అది సాధారణ లేదా హెర్బల్ మందులు అయినా సరే డాక్టర్‌ను సంప్రదించాల్సిందే. మరిన్ని కనుగొనండి తెలుగు వార్తా సేవలు ఆటోమొబైల్ వార్తల సేవలు విద్య ఉద్యోగ వార్తలు తెలుగు వార్తల సేవ వీడియో వార్తలు ముఖ్యమైన మందులు పెద్దలకు, పిల్లలకు వేర్వేరు మార్గదర్శకాలు ఉండే కొన్ని మందుల గురించి ఇప్పుడు తెలుసుకు ందాం.ఇందులో ఆస్పిరిన్ యాంటీబయాటిక్స్



ప్రధానంగా ఉన్నాయి. ఆస్పిరిన్ ఎందుకివ్వకూడదు? తలనొప్పి, పంటి నొప్పి లేదా ఫ్లూ లక్షణాలు, తీవ్ర జ్వరం ఉన్నప్పుడు ఆస్పిరిన్‌ను తరచుగా ఉపయోగిస్తారు. అయితే, పిల్లలకు ముఖ్యంగా 12 ఏళ్ల లోపు వారికి ఆస్పిరిన్ ఇస్తే 'రెయే సిండ్రోమ్' అనే తీవ్రమైన వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. ఇది కాలేయం ఇంకా మెదడుకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. ముఖ్యంగా వైరల్ ఇన్‌ఫెక్షన్ సమయంలో ఆస్పిరిన్ వాడితే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. కాబట్టి, డాక్టర్ చెప్పేవరకు పిల్లలకు ఆస్పిరిన్ లేదా దాని సంబంధిత మందులను ఇవ్వకండి. ఆస్పిరిన్‌ను కొన్నిసార్లు 'సాలిసిలేట్' లేదా 'ఎసిటైల్‌సాలిసిలిక్ యాసిడ్' అని కూడా పిలుస్తారు. కాబట్టి, లేబుల్ పూర్తిగా చదివే మందులు కొనండి. జ్వరం లేదా ఇతర అనారోగ్యాలకు ఎసిటామినోఫెన్ లేదా ఐబుప్రొఫెన్ ఇవ్వాలా అనే దానిపై కూడా డాక్టర్‌ను సంప్రదించండి. ఎసిటామినోఫెన్ : 3 నెలల కంటే తక్కువ వయసున్న పిల్లలకు లేదా కాలేయ సమస్యలు ఉన్న పిల్లలకు దీనిని ఇవ్వడం ప్రమాదకరం. ఐబుప్రొఫెన్ 6 నెలల కంటే తక్కువ వయసున్న పిల్లలకు ఇది ఇవ్వకూడదు. ఇతర మందులతో కలిపి ఇచ్చే ముందు డాక్టర్ సలహా తప్పనిసరి. జలుబు మందులు : అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ప్రకారం, 6 సంవత్సరాల కంటే చిన్న పిల్లలకు డాక్టర్ సలహా లేకుండా జలుబు లేదా దగ్గు మందులు ఇవ్వకూడదు. ఇవి సాధారణంగా లక్షణాలను తగ్గించవు, కానీ ఎక్కువ మోతాదులో తీసుకుంటే గుండె వేగం పెరగడం, మూర్ఛలు వంటి తీవ్ర దుష్ప్రభావాలు కలిగిస్తాయి. యాంటీబయాటిక్స్ ఇవి కేవలం బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్‌కు మాత్రమే పనిచేస్తాయి. జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లకు వీటిని వాడటం తప్పు. దీనివల్ల యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ పెరిగే ప్రమాదం ఉంది. హెర్బల్ / సహజ మందులు: ఇవి సురక్షితమని భావించినప్పటికీ, పిల్లల్లో అలెర్జీలు, సైడ్ ఎఫెక్ట్స్‌ను కలిగించొచ్చు. తల్లిదండ్రులు తప్పక పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్త ఏంటంటే: పిల్లలకు మందులు ఎప్పుడూ వారి వయసు,బరువు ఆధారంగానే ఇవ్వాలి. మోతాదు (డోస్) సూచనలను జాగ్రత్తగా చదివి, డాక్టర్ సలహాను తప్పకుండా పాటించాలి. అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.




# ఎవరేమనుకున్నా పట్టించుకోను



ప్రముఖ నటి రష్మిక మందన్నా ఇప్పుడు పలు విషయాల్లో వార్తల్లో నిలుస్తున్నారు. వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక ఇటీవలే టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం చేసుకున్నారు. రష్మిక బాలీవుడ్ లో ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో చేసిన థామా సినిమా ప్రమోషన్స్ లో భాగంగా గత కొంతకాలంగా తనపై వస్తున్న పుకార్లపై రెస్పాండ్ అయ్యారు. అపార్థాల వల్లే పుకార్లు పుడతాయి రక్షిత్ శెట్టితో విడిపోయాక కన్నడ చిత్ర పరిశ్రమ తనను నిషేధించిందని కొంత కాలంగా వస్తున్న పుకార్లకు రష్మిక క్లారిటీ ఇచ్చారు. తనను ఏ ఇండస్ట్రీ బ్యాన్ చేయలేదని, కొన్నిసార్లు అపార్థాల వల్ల ఇలాంటి పుకార్లు పుట్టుకొస్తాయని తెలిపారు రష్మిక. ఇతరుల కోసం మనం జీవించకూడదని, మన పని మనం చేసుకుంటూ ముందుకెళ్లాలని రష్మిక అభిప్రాయపడ్డారు.  రీసెంట్ గా రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్న కాంతార1 సినిమాపై కూడా రష్మిక రెస్పాండ్ అవలేదని ఆమెపై విమర్శలు రాగా, ఆ విషయంలో కూడా రష్మిక క్లారిటీ ఇచ్చారు. ఏ సినిమా అయినా రిలీజైన వెంటనే తాను చూడలేనని, కాంతార కూడా కొన్ని రోజులు ఆగాకే చూశానని, సినిమా చూసిన తర్వాత చిత్ర యూనిట్ కు కంగ్రాట్స్ చెప్తూ మెసేజ్ చేశానని, వాళ్లు కూడా దానికి థ్యాంక్స్ చెప్పారని రష్మిక వెల్లడించారు. అన్నీ విషయాలు కెమెరా ముందుకు తీసుకురాలేం  అన్నీ విషయాలు అందరికీ తెలియవని, పర్సనల్ లైఫ్ లో జరిగే ప్రతీ విషయాన్ని కెమెరా ముందుకు తీసుకురాలేమని, తాను కూడా అన్ని విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేసుకునే పర్సన్‌ను కాదని, అందుకే జనాలు ఏమనుకున్నా పెద్దగా పట్టించుకోనని, తన యాక్టింగ్ గురించి ఆడియన్స్ ఏం మాట్లాడతారనేదే తనకు ముఖ్యమని, దాన్ని మాత్రమే తాను లెక్కలోకి తీసుకుంటానని రష్మిక స్పష్టం చేశారు. థామా సినిమా అక్టోబర్ 21న రిలీజ్ కానుండగా, ఆ తర్వాత నవంబర్ 7న ది గర్ల్ ఫ్రెండ్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇవి కాకుండా రష్మిక పలు సినిమాలతో బిజీగా ఉన్నారు.




# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా

రిషబ్ శెట్టి  స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది.  ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు.  తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై దిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.




# అప్పుడే ఓటిటిలోకి ఇడ్లీ కొట్టు




తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ ? రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్టు టాక్ నడుస్తోంది.రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్‌కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷–లాట్‌ఫార్మ్‌కి రావడం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథలో ధనుష్ 'మురుగన్' పాత్రలో కనిపిస్తాడు. కుటుంబ వారసత్వాన్ని కాపాడుకోవడం, ఆధునిక ఆశయాలను నెరవేర్చుకోవడం మధ్య కన్ఫ్యూజ్ అయ్యే యువకుడి ఎమోషనల్ జర్నీని ఈ సినిమా చూపిస్తుంది. చివరికి తన మూలాలను తిరిగి చేరుకునే మురుగన్ పాత్రలో ధనుష్ నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తిరుచిత్రంబలం తర్వాత నిత్యా మీనన్‌తో ఆయన జోడీ ఈ సినిమాకు మరో హైలైట్. జివి ప్రకాష్ మ్యూజిక్ కూడా సినిమాకు బలంగా నిలిచింది. మొత్తంగా, థియేటర్లలో బజ్ క్రియేట్ చేసిన ఇడ్లీ కడై ఇప్పుడు ఓటీటీ లోనూ అదే మంత్రాన్ని కొనసాగించనుంది.

# కమల్, రజనీ మల్టీస్టారర్ మూవీ

## తాను దర్శకత్వం వహించడం లేదన్న ప్రదీప్ రంగనాథ్

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలను కుంటున్నాను. కమల్–రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు.  నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది.





# కార్తికేయ తొలిహీరో..అల్లరి నరేశ్

మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా  టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷–గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా స్జబెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.



## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సులు నడపాలి:పి డీ ఎస్ యు.



నందికొట్కూరు అక్టోబర్ 09:-నందికొట్కూరు నియోజకవర్గం పరిసర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థిని విద్యార్థులకు బస్సు సౌకర్యం సకాలంలో కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం డిపో ఎస్టిఐ డి గురువారం ఎం షఫీ కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి పి.మద్రిస్వామి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గ పరిసర ప్రాంత గ్రామాల నుంచి నందికొట్కూరు పట్టణానికి వేలాది మంది విద్యార్థులు రోజు చదువు అభ్యసించడానికి వస్తూ పోతూ ఉన్నారని ప్రస్తుత కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం మంచిదే అయితే నందికొట్కూరు ఆర్టీసీ డిపోలో బస్సుల కొరత మరియు పాత బస్సులు ఉండడంవల్ల విద్యార్థులకు బస్సులు కేటాయించడంలో డిపో అధికారుల వైఫల్యం వల్ల ఉన్నత చదువులు చదవాల్సినటువంటి విద్యార్థులకు సమయానికి బస్సు రానందుకు కాలేజీలలో స్కూల్లలో విద్యార్థులు మానసికంగా అనేక ఇబ్బందులకు గురి అయ్యే విధంగా కొన్ని కొన్ని ప్రైవేటు కాలేజీలలో స్కూల్లలో ఉపాధ్యాయులు సమయానికి విద్యార్థి రానందుకు క్రమశిక్షణలో భాగంగా కళాశాల నుండి పనిష్మెంట్ రూపంలో బయటికి పంపడం జరుగుతున్నది దీని ఫలితంగా నియోజకవర్గంలో ఉన్న గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నది కావున నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నత జిల్లా అధికారులు స్పందించి నందికొట్కూరు డిపోకు అదనపు బస్సులు పెంచి విద్యార్థులకు సకాలంలో బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షాన విద్యార్థులందరినీ సమీకరించి ఆర్టీసీ బస్సు డిపోను దిగ్బంధించి తదితర పోరాటాలు ఉధృతం చేస్తాం అని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు జేబీవుల్ల,డివిజన్ సహాయ కార్యదర్శిలు శివ,ఖలీల్ డివిజన్ ఉపాధ్యక్షులు అరవింద్,అబ్రార్ విద్యార్థులు పాల్గొన్నారు.


### జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



నందికొట్కూరు అక్టోబర్ 09:-రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇటీవలే నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా నియామకం కాబడిన ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీ ఎస్ ని పోలీస్ ప్రదాన కార్యాలయం నందు నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మర్యాదపూర్వకంగా కలిసి పుసగుచ్చాలు అందించి అభినందించారు.

## వైసీపీ చీప్ రాజకీయాలకు టీడీపీ చెక్ పెడుతుంది.

భారతరత్న అంబేద్కర్ ను అవమానించిన వైసీపీ పార్టీ నాయకుల వైఖరిని ఖండిస్తూ నంద్యాలలో భారీ నిరసన ఎంఎండి ఫిరోజ్, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



నందికొట్కూరు అక్టోబర్ 09:-నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ అధ్యక్షతన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మరియు జిల్లా ముఖ్య నాయకులందరూ కలిసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించి వైసీపీ పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలను ఖండిస్తూ వైసీపీ చేస్తున్న చీఫ్ రాజకీయాలకు టీడీపీ చెక్కు పెడుతుందని నినాదంతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఇటీవల చిత్తూరు జిల్లా దేవళంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నేతలు నిప్పు పెట్టిన ఘోర ఘటనను తెలుగుదేశం పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు.ఈ ఘటన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలపై, ఆయన సమానత్వ భావనపై వైసీపీ నేతలు చేస్తున్న చెత్త రాజకీయాలకు నిదర్శనం అని ఎన్ఎండి ఫిరోజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఘనంగా విజ్ఞాన భారతి పాఠశాలలో ఆర్ఎస్ఎస్ శతాబ్దివేడుకలు

కాకినాడ(విజయసారధి):కాకినాడ జిల్లాకిర్లంపూడి మండలం (జగపతినగరం సంఘ మండల్) కిర్లంపూడి గ్రామం విజ్ఞాన భారతి స్కూల్ లో గురువారం సాయంత్రం ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు జరిగినవి. ఈ కార్యక్రమం కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు తోట సర్వారాయుడు, కిర్లంపూడి పంచాయతీ మాజీ అధ్యక్షులు పెంటకోట నాగబాబు పాల్గొన్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తం గా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ఆర్ఎస్ఎస్ సర్ సంఘ చాలక్ మోహన్ భాగవత్ జీ ఇచ్చిన పిలుపుమేరకు కిర్లంపూడి విజ్ఞాన భారతి స్కూల్ ప్రాంగణంలో శతాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ హెగ్డే వార్, గురూజీ, భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి, కాషాయ ధ్వజాన్ని ప్రతిష్టించి ధ్వజ ప్రణామం చేసి, సభా కార్యక్రమాన్ని ప్రారంభించరి, ఈ సభకు విచ్చేసిన ప్రధాన వక్త లు వీర వెంకట సత్య లింగేశ్వర రావు,ఓ.ఎ రమణ



మాట్లాడుతూ 1925 విజయదశమి రోజున మహారాష్ట్ర నాగపూర్ లో డాక్టర్ జి కేవలం కొద్ది మంది సభ్యులతో ప్రారంభించిన ఆర్ఎస్ఎస్, అనేక ఆటుపోట్లను ఎదుర్కొని దినదిన ప్రవర్ధమానమై ఇంతింతై వటుడింతై అన్నట్లుగా దేశవ్యాప్తంగా వేలాది శాఖలు లక్షలాదిమంది స్వయం సేవకులు, వేలమంది ప్రచారకులతో అనేక రంగాలలో సంఘ అనుబంధ విభాగాలు ఏర్పాటు చేసి, దేశ ప్రగతిలో భాగస్వామ్యమైందని, దేశంలో క్లిష్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు అందించడంలో స్వయం సేవకులు ముందు నడుస్తారని, ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా దేశం కోసం పనిచేసే సుశిక్షితులైన క్రమశిక్షణ కలిగిన నిబద్ధత కలిగిన కార్యకర్తల కృషివలన సంఘం బలీయమైన శక్తిగా ఎదిగిందని ,భవిష్యత్తులో శక్తివంతమైన భారతదేశ నిర్మాణానికి ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అల్లు శివరామకృష్ణ , కాకినాడ జిల్లా భారతీయ కిషన్ సంఘ్ అధ్యక్షులు రాసంశెట్టి రాజా, దొడ్డ అప్పారావు, కిర్లంపూడి మండలం బిజెపి పూర్వ అధ్యక్షులు యడాలి రాంబాబు , కిర్లంపూడి మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి కంటా కాశీ విశ్వనాథం,దాడి వెంకటేష్, బుద్ధ పెద్ద కాపు, కిర్లంపూడి విజ్ఞాన భారతి స్కూల్ ప్రిన్సిపల్ గాడి శ్రీనివాసరావు, పెండ్యాల నాగేశ్వరరావు వెంకటేశ్వరరావు , నాగేశ్వరరావు ,కాకిలేటి వీర్రాజు, మరియు ఆర్ఎస్ఎస్ సభ్యులు, విద్యార్థులు,హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల ప్రైవేటీకరణతో.. పేదలకు వైద్య విద్య దూరం

## సమన్వయకర్త "డా.సుధీర్ దారా.

నందికొట్కూరు అక్టోబర్ 09:-ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు టెండర్లు పిలిచి,మెడికల్ కాలేజ్ లను డబ్బుల మూటలకు అమ్ముకువడానికి టీడీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీ ప్రవేటికరణను చేస్తుందని నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డా"సుదీర్ దారా అన్నారు...ప్రైవేట్ వ్యక్తులతో చంద్రబాబు ప్రేమ కాబట్టి మెడికల్ కాలేజ్ లను వారికి అప్పగించేందుకు కుట్రలు చేస్తుంది ఈ చంద్రబాబు ప్రభుత్వం.పేద,సామాన్య ప్రజలకు ప్రభుత్వ వైద్య విద్యను దూరం చేసి,ప్రైవేట్ పరం చేయడంతో వాటిని సీట్లను అమ్ముకోవడం చేయడం చాలా దుర్మార్గపు ఆలోచన అని,ప్రతి పేదవారికి ఉచిత వైద్య సేవలు అందాలంటే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను ఆపాలని టీడీపీ ప్రభుత్వాని హెచ్చరించారు డా"సుదీర్ దారా..మెడికల్ కాలేజ్ ప్రవేటికరణ తెలుగుదేశం పార్టీ నేతల మేలు కోసం చంద్రబాబు తీసున్న నిర్ణయం అని,మెడికల్ కాలేజ్ ప్రవేటికరణ మా వైఎస్ఆర్సీపీ పార్టీ అడ్డుకుని తీరుతుందని, రాబోయే రోజుల్లో గ్రామ గ్రామన మెడికల్ కాలేజ్ ప్రవేటికరణ



ఆపాలని కోటి సంతకాలతో పెద్ద ఉద్యమం చేసి చంద్రబాబు ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామని× అన్నారు.టీడీపీ అధికారపార్టీ నేతలు కొందరు పులివెందులలో మెడికల్ కాలేజ్ ఎందుకు కట్ట లేదు అని మా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిని అంటున్నారు..వారికి ఒక్కటే అడుగుతున్న పులివెందులకు రాండి అక్కడ మెడికల్ కాలేజ్ ఉందా లేదా చూసి ఆ కాలేజ్ వద్ద ఫోటో తీసుకొని చూడండి అప్పుడు మీకే అర్థం అవుతుంది..పులివెందుల మెడికల్ కాలేజ్ లేకపోతే ఎన్ఎంసి (నేషన్ మెడికల్ కౌన్సిల్) మెడికల్ సీట్లు ఎలా ఇస్తుంది..ఇది కూడా తెలియదా మీకు,ఎదో అబ్బాద్ధపు మాటకు చెప్పి ప్రజలను మోసం చేయాలి అంటే కుదరదు మా జగన్మోహన్ రెడ్డి గారి మాదిరిగా మీరు మెడికల్ కాలేజ్ లను నిర్మించి చూపించండి అంటూ టీడీపీ నేతలు సవాల్ విసిరారు..మెడికల్ కాలేజ్ లకు 7000వేల కోట్లు మెడికల్ కాలేజ్ లకు ఖర్చు చేయాలని చంద్రబాబు ఇంకా ప్రజలకు ఏమి చేస్తారు..మీకు చేత కాకపోతే దిగిపోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ జడ్పీటీసీలు,సర్పంచ్ లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## వైద్యుల సాహస సైకిల్ యాత్ర అభినందనీయం..

## ఎంపీ బైరెడ్డి శబరి

నందికొట్కూరు అక్టోబర్ 09:-ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్, బోన్ క్యాన్సర్ నివారణకు ప్రజల్లో అవగాహన పెంచి చైతన్యం కలిగించేందుకు యువ వైద్యుల సాహస ప్రయత్నం గొప్పదని, అందులో ఐదు మంది యువ మహిళా కూడా సైకిల్ తొక్కుతూ పాల్గొనడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి(కాశీ)నుంచి తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి వరకు 15 మంది యువ వైద్యులు, అందులో 5 మంది యువ మహిళా వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేస్తూ బోన్ క్యాన్సర్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం కర్నూలు నగరంకు చేరుకున్నారు. నేటికీ సుమారు 3 వేల కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుతూ కర్నూలు టోల్ ఫ్లాజా వద్దకు చేరుకోగానే నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సాహస వైద్య బృందంకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బి పి,షుగర్ కన్నా క్యాన్సర్ వ్యాధి ప్రజలను పీడిస్తుందని, కర్నూలు జిల్లాలో అత్యధిక క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు ఉండడం ఆందోళన కలిగిస్తుందని,ప్రతి కుటుంబంలో ఒకరు క్యాన్సర్ జబ్బుతో భాద పడుతున్నారని,కలుషిత ఆహారం,వాతావరణంలో మార్పుల వల్ల క్యాన్సర్ జబ్బులు వస్తున్నాయని, ముందు శరీరంను పరీక్షించి వ్యాధి లక్షణాలు కనబడితే వెంటనే డాక్టర్ వద్ద చికిత్స చేయించుకోవాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు.కాన్సర్,బోన్ క్యాన్సర్ వ్యాధి నుంచి ప్రజలు మీకు మీరే కాపాడుకోవాలని, ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని,ముందుగా గుర్తిస్తే వ్యాధి పెరగకుండా అదుపు చేసుకోవచ్చని, వ్యాధిని నివారించుకోవచ్చని, దేశ ప్రజలకు



అవగాహన కల్పిస్తూ వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేయడం గొప్ప విషయం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కాశీ నుంచి కన్యాకుమారి వరకు సాహస సైకిల్ యాత్ర చేస్తున్న 15 మంది వైద్య బృందం,వారి సహాయకులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలులోని ఆమె ఇంట్లో గురువారం రాత్రి బస ఏర్పాటు చేశారు. కర్నూలు టోల్ ఫ్లాజా వద్ద వైద్య బృందంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో పాటు కర్నూలు డీ ఎస్ పి మహబూబ్ బాషా,టీడీపీ సీనియర్ నాయకులు మల్లెల పుల్లారెడ్డి,వేముల శ్రీధర్ శెట్టి, రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ, నాగభూషణం,గణేష్,కిషోర్ తదితరులు స్వాగతం పలికి కన్యాకుమారి వరకు మీ సాహస యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి వరకు వారి వెంట వచ్చారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎంపిక.



నందికొట్కూరు అక్టోబర్ 09:-రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ రఘురామాచార్యులు తెలిపారు.ఉమ్మడి కర్నూలు జిల్లా అండర్ 19 కబడ్డీ సెలక్షన్స్ లో సుధీర్,ఎఫ్సీబా విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. శివప్రసాద్ స్టాండ్ బైగా ఎంపికైనట్లు తెలిపారు.వీరిని ఫిజికల్ డైరెక్టర్ రియాజుద్దీన్, అధ్యాపకుడు చంద్రహాస్ అభినందించారు.

## సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్ సుప్రీంలో ఎంట్రీని నిషేధిస్తూ ప్రకటన విడుదల

న్యూఢిల్లీ,అక్టోబర్9: సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# శ్రీలంక నేవీ అదుపులో 30మంది తమిళ జాలర్లు

## తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ

కొలంబో,అక్టోబర్9: అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు.ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

# హైకోర్టు వద్ద బిసి సంఘాల నేతల ఆందోళన

## సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు

హైదరాబాద్,అక్టోబర్9: బిసి రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించడంతో హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేతలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది.

# అధికారులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం

## :జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు(విజయసారథి):అధికారులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు టోల్గేట్ సమీపంలోని రాగమయూరి వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో పర్యటన ఏర్పాట్లకు సంబంధించిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్ కి సంబంధించిన ఏర్పాట్ల పురోగతి గురించి ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఆరా తీశారు. ఆర్ అండ్ బి ఎస్ఈ స్పందిస్తూ ప్రధాన మంత్రి కొరకు 3 హెలిప్యాడ్ లను ఏర్పాటు చేయడం జరుగుతోందని, గ్రావెల్ వేశామని, మెటల్ లేయర్, బిటి లేయర్ వేయాల్సి ఉందని, దీనిని వేగవంతంగా పూర్తి చేస్తామని ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కొరకు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని ఎస్ఈ పేర్కొన్నారు. 11 పార్కింగ్ ప్రదేశాల్లో మొక్కలు తొలిగించే పనులు, లెవెలింగ్ పనులు పూర్తి చేశారని, ఇంటర్నల్ రోడ్స్ 11 వ తేదీ నాటికి పూర్తి చేయాలని వేయాలని కలెక్టర్ పార్కింగ్ ఇంచార్జి లు గా ఉన్న ఇరిగేషన్ ఎస్ఈ , పంచాయతి రాజ్ ఎస్ఈ, హౌసింగ్ పిడి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ లను ఆదేశించారు.పార్కింగ్ ప్రదేశంలో మెడికల్ క్యాంప్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఫైర్ ఇంజన్, టాయిలెట్, అంబులెన్స్ లు, తాగు నీరు ఏర్పాటుచేయాలని, వాటికి ప్లేస్ రిజర్వ్ చేసి పెట్టుకోవాలన్నారు.పార్కింగ్ ప్రదేశంలో షామియానా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మాన్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.పార్కింగ్ ఏరియా, వెన్యూ, రోడ్ రూట్, ఫుడ్ లొకేషన్ ప్రదేశాల్లో బాగా కనిపించే విధంగా పెద్ద పెద్ద సైన్ బోర్డు లను పెట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అదే విధంగా పార్కింగ్ ప్రదేశంలో, నన్నూరు టోల్ గేట్ వద్ద కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు.డివైడర్ ల దగ్గర ప్లాంటేషన్ బాగా చేయించాలన్నారు. టాయిలెట్ ల ఏర్పాటు గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆరా తీశారు.మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఇప్పటికి 94 టాయిలెట్ లను పెట్టడం జరిగిందని, 15 వ తేది నాటికి అన్ని టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కి వివరించారు.12 వ తేది లోపు అవసరమైనన్ఫ్రాస్ట్రక్చర్ ఏమైనా ఉంటే తెప్పించుకోవాలని, 14 వ తేదీన రిహార్సల్ చేస్తామని కలెక్టర్ తెలిపారు.పారిశుధ్యం పనులు బాగా జరగాలని, 11 వ తేది నుండి రాత్రి కూడా షిఫ్ట్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు.16 వ తేదీన ప్రతి పార్కింగ్ ప్రదేశంలో 3 ట్రాక్టర్ లను పెట్టీ నార్మ్స్ ప్రకారం శానిటేషన్ సిబ్బందిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీపీఓ ను ఆదేశించారు.శానిటేషన్ సిబ్బంది యూనిఫాం లు వేసుకునే విధంగా చూసుకోవాలన్నారు.రోడ్డు పై ఉన్న డివైడర్ ల దగ్గర ప్లాంటేషన్ పనులు చేయించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.బస్సులో ప్రజలకు భోజనాలు అందించడంతో పాటు త్రాగు నీరు బాటిల్ లను కూడా ప్రజలకు అందచేయాలని కలెక్టర్ డిఎస్ఓ ను ఆదేశించారు.సభకు హాజరయ్యే ప్రజలకు ఒకొకరికి 3 లీటర్ లు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.నన్నూరు టోల్ ప్లాజా దగర నుండి 8 అప్రోచ్ రోడ్ల దగర పాయింట్ లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు మజ్జిగ, త్రాగు నీరు అందచేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.ప్రతి పార్కింగ్ ప్రదేశంలో 2 అంబులెన్స్ లు, మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలన్నారు.గ్యాలరీ లలో ఎంబిబిఎస్ డాక్టర్ తో పాటు పారా మెడికల్ స్టాఫ్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు.జీజీహెచ్ సూపరింటెండెంట్ గుర్తించిన 4 ఆసుపత్రులలో కావలసిన పరికరాలు,అవసరమైన ఎమర్జెన్సీ మందులు ఉన్నాయా? లేదా? వెరిఫై చేసుకోవాలని అదే విధంగా దగ్గర్లో మందులు ఏవైనా ఎక్స్పైర్డ్ ఉంటే వాటిని రీప్లేస్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జీజీహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు.12 వ తేది నాటికి 20 బెడెడ్, 10 బెడెడ్ ఆసుపత్రులను సిద్ధం చేయాలని కలెక్టర్ మాన్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. హాస్పిటల్ లో ఆర్థోపెడిక్ డాక్టర్లు, స్పెషలిస్ట్



డాక్టర్ లను, మెడికల్ సిబ్బంది ఆసుపత్రిలో ఉండాలన్నారు.కల్చరల్ ప్రోగ్రామ్స్ స్టేజ్ కి కుడి వైపున ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు... 16 వ తేదీన అవసరమైన ఫైర్ ఇంజన్ వాహనాలను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.ప్రస్తుతానికి ఒక మినీ ఫైర్ ఇంజన్ వాహనాన్ని నన్నూరు టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.హెలిప్యాడ్, సభ ప్రాంగణం, గ్రీన్ రూమ్, లైవ్ కవరేజ్ కి అవసరమైన నెట్ కనెక్షన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బి ఎస్ ఎన్ ఎల్ అధికారులను ఆదేశించారు.మెడికల్ క్యాంప్, తాత్కాలిక ఆసుపత్రి లలో విద్యుత్ సౌకర్యం, అన్ని పార్కింగ్ ప్రదేశాల్లో లైటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. రవాణా కి సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని, అదే విధంగా కాన్వాయ్ వాహనాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ డిటీసిని ఆదేశించారు. యూనియన్ మినిస్టర్ లు కూడా 6 మంది వచ్చే అవకాశం ఉందని, అందుకే స్పేర్ గా కాన్వాయ్ వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ డిటీసిని ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలు రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పాలన కోరుచున్నారు.

## ఏఐసిసి సెక్రెటరీ, ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ గణేష్ కుమార్ యాదవ్



కర్నూలు(విజయసారథి):దేశ ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పాలన కోరుచున్నారని ఏఐసిసి కార్యదర్శి ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి గణేష్ కుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. గురువారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశమునకు ముఖ్య అతిథులుగా హాజరైన గణేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందని 11 సంవత్సరముల బీజేపీ పాలనలో దేశ ప్రజలు జీఎస్టీ పేరుతో పన్నుల భారంతో విసిగిపోయారని ప్రధాని మోదీ బీహార్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు జీఎస్టీ తగ్గించామని తాయిలాలు వేస్తున్నారని ఇలాంటి వారిని ప్రజలు నమ్మరని జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు శ్రీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ ప్రజల కష్టాలు తెలుసుకున్నారని బిజెపి చేస్తున్న దొంగ ఓట్ల కుట్రలను రాహుల్ గాంధీ బయటపెట్టారని ప్రజలు అన్నీ గమనిస్తూ బిజెపిని సాగనంపి కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారని గణేష్ కుమార్ తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మస్తాన్ వలి మాట్లాడుతూ బిజెపి ఓట్ల దొంగతనం బయటకు తీసిన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ కి మద్దతుగా ఓట్ల దొంగ గద్దె దిగు అను నినాదంతో సంతకాల సేకరణ చేపట్టాలని మరియు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరలో ఉన్నాయని ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై కుట్రపూరిత దాడి జరిగిందని ఎన్డీఏ పాలన బ్రిటీష్ పాలనను తలపిస్తుందని రాహుల్ గాంధీ గారి పై 33 కేసులు కుట్రపూరితంగా పెట్టారని దేశ ప్రజలకు తోడుగా రాహుల్ గాంధీ ఉన్నారని, దొంగ ఓట్ల పై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మనమందరం మద్దతుగా నిలిచి సంతకాల సేకరణ చేపట్టి పూర్తి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు మస్తాన్ వలి పిలుపునిచ్చారు. ముందుగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన గణేష్ కుమార్ యాదవ్,మస్తాన్ వలి కి జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు ఘనంగా సన్మానించిన అనంతరం సమావేశం జరిగింది అనంతరం నియోజకవర్గాల వారీగా సమీక్ష నిర్వహించి నాయకుల అభిప్రాయాలు పార్టీకి అభివృద్ధికి చేపట్టవలసిన సలహాలు తీసుకున్నారు. అనంతరం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో స్థానిక పెద్ద మార్కెట్ ప్రాంతంలో రాహుల్ గాంధీ కి మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిసిసి అధ్యక్షులు, ఎఐసిసి మెంబర్ కర్నూలు జిల్లా ఇన్చార్జి జే లక్ష్మీనరసింహ యాదవ్, మాజీమంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం నాగ మధు యాదవ్, మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు యం ఖాసిం వలి, బి క్రాంతి నాయుడు, రమేష్ యాదవ్, అనంత రత్నం మాదిగ,ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ దేవిశెట్టి ప్రకాష్, మైనార్టీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నూర్, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ,ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి భాష, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ వై మారుతీ రావు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమన్, ప్రధాన కార్యదర్శి రజాక్ వలి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, సిటీ ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు కాంగ్రెస్ నాయకులు రియాజుద్దీన్, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ హై, షేక్ మాలిక్ భాష, బి సుబ్రహ్మణ్యం, శ్రీనిద్ రాయల్, దేవిశెట్టి వీరేష్, గోవర్ధన్ రెడ్డి మల్లేష్, సిటీ ఐఎన్ టియుసి అధ్యక్షులు ఆర్ ప్రతాప్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి మొదలగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి వారోత్సవాలు

గార్గేయపురం(విజయసారథి):ఆంధ్రప్రదేశ్ రాష్ట జాతవైవిధ్య మండలి చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్,మెంబర్ స్క్రిలి పి. రామువన్యప్రాణి వారోత్సవాలు – 2005ఆంధ్రప్రదేశ్ రాష్ట జీవవైవిధ్య మండలి చైర్మన్ నీలయపాలెం విజయ్ కుమార్,మెంబర్ సెక్రటరీ పి. రాము కృష్ణ ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు వన్యప్రాణి వారోత్సవాలు జరిగాయి. ప్రతి ఏటా ఇది జరుగుతుంది. ఇందులో భాగంగా “జీవవైవిధ్య యాజమాన్య కమిటీ గార్గేయపురం గ్రామ సర్పంచ్ గ్రామ పంచాయితి నందు జీవవైవిధ్య యాజమాన్య కమిటి చైర్మన్ గూడెము సోమేశ్వ తమ్మ ఆన్వర్యంలో గ్రామసచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశం ను శ్రీ వినాయక రూరల్ డెవలప్మెంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు జి రాములు ఆధ్వర్యంలో జరిగింది. అంతరించిపోతున్న జీవ జాతులను సంరక్షించాలని సంప్రదాయ వైద్యము, పక్షులు, జంతువులు, ఆహార ధాన్యాలు సంరక్షించుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జమ్ములయ్య వి నరింపులు, ఎన్, వెంకటరెడ్డి, ఆంజనేయులు, మృత్యుంజయ రెడ్డి,గొల్ల సుంకన్న,యెసెపు, సచివాలయ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్ జయంతి, నాగ ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అవగాహన ర్యాలీ

కడప(విజయసారథి):ప్రజల్లో అవగాహన కల్పించడానికి, “సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్'' రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లావైద్య మరియు ఆరోగ్యశాఖధికారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై స్థానిక ఐ ఎం ఏ హాల్ నుండి సెవెన్ రోడ్స్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఐ. ఎం. ఏ. హాల్ లోసమావేశం నిర్వహించి జీఎస్టీ 2.0 పై ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలు పేదల కు మరింత అందుబాటులోకి వైద్య సేవలు, వ్యక్తి గత ఆరోగ్య భవిత భీమా పాలసీ ప్రీమియం పై 18,% నుండి పన్ను పూర్తి గా తగ్గించారనీ తెలిపారు. దీర్ఘకాళిక వ్యాధుల మందులపై, డైగ్నోస్టిక్ టెస్ట్ కిట్స్ పై కూడా పన్ను పూర్తిగా తగ్గించారనీ తెలిపారు. ఈ సమాచారాన్ని ఆరోగ్యాసిబ్బంది ప్రజలకు



తెలపాలని ప్రజలకు వ్యక్తి గత ఆరోగ్యభిమా గురించి అవగాహనా కల్పించాలన్నారు.అడిషనల్ కమిషనర్ అఫ్ మునిసిపల్ కమిషనర్ రాకేష్ మాట్లాడుతూ విలేజ్ లెవెల్ లో ఆరోగ్యాకార్యకర్తలు, అశా వర్కర్లు ప్రజలకు తెలపాలని కోరారు.ప్రజలు నూతన జీఎస్టీ విధానం ద్వారా వస్తువులు మరియు సేవలపై లభించే ఆర్థిక ప్రయోజనాలను తెలుసుకొని, “సూపర్ సేవింగ్స్” అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అఫ్ సేల్ టాక్స్ ఆఫీసర్ పద్మావతి, జాయింట్ కమిషనర్ అఫ్ సేల్ టాక్స్ డాక్టర్ జమున,ఐ ఎం ఏ అధ్యక్షుడు అవ్వారు,డెమో. భారతి, మలేరియా అధికారి మనోరమ,వేదాంత హాస్పిటల్ డాక్టర్ క్రాంతికుమార్,ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం అర్జున్,డాక్టర్ చంద్రశేఖరెడ్డి,డాక్టర్. శశిభూషనరెడ్డి, డాక్టర్ ఉమామహేశకుమార్, డాక్టర్. రవిబాబు, డాక్టర్. ప్రవీణ్, డాక్టర్. వెంకటాచంద్రారెడ్డి, ప్రోగ్రాఆఫీసర్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులు మారడం లేదు.: రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కూటమి నేతలు.

కర్నూలు(విజయసారథి)రాష్ట్ర ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలు మారడం లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని పాత బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహాన్ని వైసీపీ నేతలు ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి అన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే తప్పుచేయడానికి కూడా ఆలోచించే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజలు వైసీపీ నేతల ఆగడాలన్నీ గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ మఠం లో సువర్ణ పల్లకి సేవ

## సువర్ణ పల్లకిలో మృత్తికా బృందావనం ఊరేగింపు.



మంత్రాలయం(విజయసారథి):పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం అర్చకులు జయతీర్థ,కపీల్ స్వామి, సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని సువర్ణ (బంగారు) పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో ఘనంగా అంగరంగ వైభవంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్, కుర్ది జయతీర్థ,అనంత,గురు, రమేష్, సెక్యూరిటీ సూపర్వైజర్లు,సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 20న తిరుమలలో దీపావళి ఆస్థానం

## ఆర్జిత సేవలను రద్దు చేసిన టిటిడి

తిరుమల,అక్టోబర్: తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com